# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 238, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 11 - నవంబర్ - 2024


## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు - 24 మంది మృతి



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో శనివారం జరిగిన పేలుడులో సుమారు 24 మంది మరణించారు. 40 మందికి పైగా గాయపడ్డారు. పేలుడు జరిగిన సమయంలో ప్లాట్‌ఫారమ్‌పై నుంచి పెషావర్‌కు వెళ్లేందుకు రైలు సిద్ధంగా ఉంది. ఈ సమయంలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 24 మంది మృతి చెందినట్టుగా వార్తలు వస్తున్నాయి.

## పంజరంలో తల.. స్మోకింగ్ మానేందుకు విచిత్ర శిక్ష




న్యూఢిల్లీ : పంజరంలోని పక్షులను మనం చూస్తుంటాం. కానీ ఒక వ్యక్తి తల చాలా ఏళ్లుగా పంజరంలోనే ఇరుక్కుపోయి ఉంది. సిగరెట్ స్మోకింగ్ మానేసేందుకు.. అతగాడు తనకు తాను విధించుకున్న కఠినాతి కఠినమైన ఆంక్ష ఇది. టర్కీకి చెందిన ఇబ్రహీం ఉకెల్ తలకు పంజరం ఉందనే వార్త చాలా పాతది. 2013లోనే ఈ న్యూస్ బయటికి వచ్చింది.

## అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రి



అమరావతి : కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు మరో మంచి వార్తను తెలిపింది. అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రి, 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ దవిభజన సమయంలో, ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తెలంగాణకు వెళ్లిపోవడంతో, మిగతా..2లో



2లో

### ఈ అంశాల ఆధారంగానే పదవులు ఇచ్చాం...

# బాధ్యతగా పనిచేయండి

### ఏపీలో రెండో విడత నామినేటెడ్ పదవుల కేటాయింపు



**కొత్తగా నామినేటెడ్ పదవులు పొందినవారికి చంద్రబాబు శుభాకాంక్షలు**

**తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో పదవులు కల్పించామని వెల్లడి**

అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం రెండో విడత నామినేటెడ్ పోస్టులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన ప్రభుత్వం... రెండో లిస్టులో ఏకంగా 62 మందికి చైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత... పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు. వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా... క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి. పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపి... వారికి అభినందనలు తెలియజేశారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని సూచించారు. "పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశాము. ఎంతో మంది ఆశావాహులు ఉన్నారు. అయితే కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశాము. పార్టీ కోసం మీ పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో మిగతా..2లో

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

### ఇళ్లు దగ్ధం, మహిళపై కాల్పులు

న్యూఢిల్లీ : మణిపూర్ లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తతలు చెలరేగగా, శనివారం బిష్ణుపూర్ లో మళ్లీ హింస చెల రేగింది. మణిపూర్ లోని బిష్ణుపూర్ జిల్లాలో వరి పొలాల్లో పనిచేసే ఓ మహిళను కొండలకు చెందిన




ఉగ్రవాదులు కాల్చి చంపారు. మణిపూర్ లోని సైటోన్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. లోయ ప్రాంతంలో వ్యవసాయ భూమిలో ఉన్న రైతులపై కొండ ప్రాంతం నుంచి కాల్పులు జరపడంతో ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని, ఈ ఘటన గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసిందని, ఈ దాడులను అడ్డుకునేందుకు ఆ ప్రాంతంలో మిగతా..2లో

## నవంబరు 14 నుంచి డిసెంబరు 9 వరకు ప్రజా విజయోత్సవాలు : భట్టి

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నవంబరు 14 నుంచి డిసెంబరు 9 వరకు 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగ నున్నాయి. ఈవివరాలను శనివారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి మిగతా..2లో





## మహా - ఎన్నికల్లో కేసీఆర్ ఉనికి.. ప్రశ్నార్థకం!

తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా మార్చింది.. జాతీయస్థాయిలో పుంజుకునేందుకే

కేసీఆర్ ఎక్కడా కూడా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టలేదు

తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రలో కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు మిగతా..2లో

# అపర భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు..

- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ మహబూబ్ నగర్‌కు ఏం చేశారు?
- కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు పార్లమెంట్‌కు పంపారు
- ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల వలసలు కొనసాగుతున్నాయి
- పాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నాం



హైదరాబాద్: అపర భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు పార్లమెంట్‌కు పంపారని కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ మహబూబ్ నగర్‌కు ఏం చేశారు? అని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, పరిశ్రమలు రాలేదని మండిపడ్డారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల వలసలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా జిల్లా ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మక్తల్, నారాయణ్ పేట్, కొడంగల్ ప్రాజెక్టు పనులు.. అపర భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వలసలు ఆపాలని నేను ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కురుమూర్తి స్వామి సాక్షిగా చెబుతున్నా ఈ ప్రాంత బిడ్డగా అన్ని రంగాల్లో పాలమూరును అభివృద్ధి చేస్తా అన్నారు. మాట నిలుపుకొకపోతే చరిత్ర క్షమించదని తెలిపారు. ఆనాడు హైదరాబాద్ రాష్ట్రానికి పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావుకు ముఖ్యమంత్రి పదవి అవకాశం వచ్చిందన్నారు. మిగతా..2లో

## తమాషాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.. మీ సంగతి చూస్తా..




విజయవాడ : సోషల్ మీడియాలో విలువలకు స్థానం లేకుండా.. విమర్శల పేరుతో విచ్చలవిడిగా పోస్టులు పెడితే ఊరుకునేది లేదని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హెచ్చరించారు. శ్రీశైలం నుంచి విజయవాడకు సీ - ప్లేన్ సేవల్ని ప్రారంభించిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి.. అసభ్యకర పోస్టులపై తమ వైఖరిని వెల్లడించారు. ఇకపై మీరు 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారంటూ వ్యాఖ్యానించారు. రాజకీయాలు హుందాగా ఉండలన్న చంద్రబాబు.. ఎవరైనా గౌరవం కోసమే రాజకీయాల్లోకి వస్తారన్నారు. అలాంటిది.. ఇలాంటి అసభ్యకర ధోరణిలో పోస్టులను చూడాల్సి రావడం దుర దృష్ట మన్నారు. తాను గతంలో మూడు సార్లు ముఖ్య మం త్రిగా ఉన్నానన్న

# పోలీసులుపై పవ(ర్)న్ ఫైర్..

- రోడ్డు ప్రమాదాల సమయంలో బాధ్యతగా వ్యవహరించండి
- కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాద ఘటన
- ఇద్దరు విద్యార్థులు చనిపోతే పోలీసుల తీరు
- బాధితులకు మనస్తాపం కలిగించింది
- ఇంతటి బాధలోనూ రేవంత్ తల్లిదండ్రులు అవయవదానం
- మృతుల కుటుంబాలకు పరామర్శ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



మంగళగిరి : ఏపీలో పోలీ సులు వ్యవహరిస్తున్న తీరు పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహంగా ఉన్నారు. మొన్నటి మొన్న పిఠాపురం పర్యటనలో మిగతా..2లో

2లో

## ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి 'సాగర్'వివాదం



విజయవాడ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరోసారి 'నాగార్జున సాగర్ వివాదం' రాజుకుంది. శనివారం కూడా తెలంగాణ అధికారులు యథావిధిగా రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లగా...తెలంగాణ సిబ్బందిని ఏపీ డ్యామ్ సిబ్బంది అడ్డుకోవడంతో జల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. గత ఏడాది సరిగ్గా నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున దనాగార్జున సాగర్ వద్ద యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. మళ్లీ నవంబర్ లోనే సాగర్ వివాదం తెరపైకి వచ్చింది. ఈసారి కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదు వివాదానికి దారితీసింది. వాటర్ రీడింగ్ తీసేందుకు తెలంగాణ అధికారులు ప్రయత్నించారు. వీరిని ఏపీ ఇరిగేషన్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కృష్ణా రివర్ మేనేజ్మెంట్ మిగతా..2లో

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

# : ఇళ్లు దగ్ధం, మహిళపై కాల్పులు

మొదటి పేజి తరువాయి

మోహరించిన కేంద్ర బలగాలు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఈ ప్రాంతానికి అదనపు భద్రతా బలగాలను పంపించారు.మణిపూర్‌లోని జిరిబమ్ జిల్లాలో గిరిజన హ్మార్ గ్రామంలో సాయుధ మిలిటెంట్లు దాడి చేశారు. అక్కడ 31 ఏళ్ల మహిళపై కాల్పులు జరిపి, ఆ తరువాత ఆమెకు నిప్పంటించి సజీవ దహనం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం మహిళ కాలిపోయిన మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. జైరాన్ హ్మార్ గ్రామంలో గురువారం సాయంత్రం ఉగ్రవాదులు ఆరు ఇళ్లకు నిప్పుపెట్టారని పోలీసులు తెలిపారు. దాడి సమయంలో పలువురు గ్రామస్తులు పారిపోయి సమీపంలోని అడవిలో ఆశ్రయం పొందారని తెలిపారు.మృతురాలిని 31 ఏళ్ల జోసాంగ్కిమ్ అనే ఉపాధ్యాయురాలిగా గుర్తించారు. ఆమె తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి అదే గ్రామంలో నివసిస్తోందని స్థానికులు తెలిపారు. సాయుధులైన మెయిటీ మిలిటెంట్లు గ్రామంపై జరిపిన దాడిలో ఆమె మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మణిపూర్ లోని మెయితి కమ్యూనిటీతో ఘర్షణలో ఉన్న కుకి-జో గొడుగులోని గిరిజన గ్రామాల్లో హ్మార్ ఒకటి. గత ఏడాది మే నుంచి ఇంఫాల్ లోయకు చెందిన మెయిటీస్, మణిపూర్ లోని కొండలకు చెందిన కుకీల మధ్య జరిగిన జాతి హింసలో 200 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో

# బాంబు పేలుడు - 24 మంది మృతి

మొదటి పేజి తరువాయి

అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. క్షతగాత్రులందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, రెస్క్యూ టీం ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే బాంబు స్క్వాడ్ బృందాలు వచ్చాయి. ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోంది.క్వెట్టా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆపరేషన్స్ మహ్మద్ బలోచ్ మాట్లాడుతూ.. 'ఈ సంఘటన సూసైడ్ బాంబ్ ద్వారా జరిగిందని పిస్తుంది. అయితే ఇది కచ్చితమని చెప్పలేం. పేలుడు స్వభావాన్ని నిర్ధారించడానికి దర్యాప్తు జరుగుతోంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ చాలా మంది ఉన్నారు.' అని మహ్మద్ చెప్పారు.సుమారు 100 మంది వ్యక్తులు ఉన్నట్టుగా తెలుస్తోందని మహ్మద్ చెప్పారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టా నుండి గ్యారీసన్ సిటీ రావల్పిండికి వెళ్లేందుకు ప్రయాణికులు రైలు కోసం ఎదురు చూస్తున్న సమయంలో బాంబు పేలిందని తెలిపారు.ఇటీవలి కాలంలో పాక్‌లో బాంబు పేలుడు ఘటనలు ఎక్కువైపోయాయి. కొన్ని రోజుల కిందట ఉత్తర వజీరిస్థాన్‌లో పేలుడు ఘటనలో నలుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. కొందరికి గాయాలు అయ్యాయి. అంతేకాదు.. ఓ పాఠశాల దగ్గరలోనూ బాంబు పేలుడుతో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు.ఈ ఘటనలకు కొన్ని రోజుల కిందట బలూచిస్థాన్‌లోని ఒక పాఠశాల సమీపంలో బాంబు పేలగా.. ఐదుగురు పాఠశాల విద్యార్థులతో సహా ఏడుగురు చనిపోయారు. చాలా మంది గాయపడ్డారు. ఇలా అనేగ బాంబు పేలుడు ఘటనలు పాకిస్థాన్‌లో జరుగుతున్నాయి.

# పంజరంలో తల..

# స్మోకింగ్ మానేందుకు విచిత్ర శిక్ష

మొదటి పేజి తరువాయి

అయితే తాజాగా దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఇబ్రహీం ఉకెల్ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో అని చర్చించు కుంటున్నారు. ఇంకా పంజరంలోనే అతగాడి తల ఉందా అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. ఈ అప్‌డేట్లతో తాజాగా టర్కీలోని మీడియాలో కథనాలు వచ్చాయి. వాటిలోని వివరాలు చూద్దాం.టర్కీకి చెందిన ఇబ్రహీం ఉకెల్ చైన్ స్మోకర్.అతగాడు తనకు టైం దొరికినప్పుడల్లా సిగరెట్లు తాగుతుండేవాడు.స్మోకింగ్ ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా.. ఇబ్రహీం అస్సలు వెనక్కి తగ్గేవాడు కాదు.అతడిని స్మోకింగ్ మాన్పించాలని చాలామంది కుటుంబ సభ్యులు ట్రై చేసి అలసిపోయారు. కానీ అతడు మాత్రం స్మోకింగ్ మానలేదు.ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక టర్నింగ్ పాయింట్ ఉంటుంది. అదే విధంగా ఇబ్రహీం జీవితంలోనూ ఒక టర్నింగ్ పాయింట్ వచ్చింది.ఇబ్రహీంకు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ వ్యక్తి ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయాడు. బాగా స్మోకింగ్ చేసినందు వల్లే అతడికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చిందని డాక్టర్లు చెప్పారు. డాక్టర్ల మాటలు విన్న ఇబ్రహీంకు చెమటలు పట్టాయి. ఇక స్మోకింగ్ జోలికి పోవద్దని అతడు డిసైడయ్యాడు.ధూమపానం మానేయాలని డిసైడైన వెంటనే.. ఇబ్రహీం తన తల పట్టేలా 130 అడుగుల రాగి తీగతో ఒక ప్రత్యేక పంజరాన్ని తయారు చేయించాడు.ఆ పంజరం తాళపు చెవిని తన కుటుంబ సభ్యులకు ఇచ్చాడు. అది ఇబ్రహీం భార్య దగ్గర ఉంటుంది.అప్పట్లో ఇబ్రహీం ఎక్కడకు వెళ్లినా ఈ పంజరం ధరించే వెళ్లేవాడు. ఇప్పుడు ఎలా ఉన్నాడనేది ఎవరికీ తెలియదు.భోజనం చేసేటప్పుడు, రాత్రి నిద్రపోయేటప్పుడు మాత్రమే ఇబ్రహీం భార్య ఈ పంజరాన్ని ఓపెన్ చేస్తుంది.

## అమరావతిలో 500 పడకల

# ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రి

మొదటి పేజి తరువాయి

ఆ స్థాయిలో ఆసుపత్రి ఏపీలో లేకపోయింది. దీనికి పరిష్కారంగా, అమరావతిలో కొత్తగా ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించడంతో, హైదరాబాద్‌లో నిర్మించినట్లే అమరావతిలోనూ ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది.అమరావతిలో ఈఎస్ఐ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ తన నివేదికను త్వరలోనే కేంద్ర ప్రభుత్వ ఈఎస్ఐ కార్పొరేషన్‌కు సమర్పించనుంది.ఎంసీఐ (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) నిబంధనల ప్రకారం, మెడికల్ కాలేజీ నిర్మాణానికి కనీసం 25 ఎకరాలు భూమి అవసరం, అలాగే ఈఎస్ఐ సీఐ (ఈఎస్ఐ కార్పొరేషన్) నిబంధనల ప్రకారం, 500 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 10 ఎకరాలు భూమి కావాలి. ఈ మేరకు, ఆ భూములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించనుంది.మరొకవైపు, ఈ ఆసుపత్రి నిర్మాణం మరియు నిర్వహణను ఈఎస్ఐ కార్పొరేషన్‌కు అప్పగించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అదనపు వ్యయం కలుగదు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆసుపత్రిని స్వయంగా నిర్వహించాలనుకుంటే, ఒప్పందం ప్రకారం 1/8 వంతు వ్యయం భరించాల్సి ఉంటుందని సమాచారం.అమరావతిలో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే నేషనల్ హైవేలు, రైలు మార్గాలు నిర్మాణం ప్రారంభమయ్యాయి. రాబోయే రోజుల్లో ఐటీ కంపెనీలు, హోటళ్లు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తాయని అంచనా వేయబడుతోంది. ఈ అన్ని రంగాల్లో ఉద్యోగాలు కల్పించబోతున్న సంస్థలు, వాటిలో పని చేసే వారు ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు.ప్రస్తుతానికి రాష్ట్రవ్యాప్తంగా 14,55,987 మంది ఈఎస్ఐ కవరేజ్‌లో ఉన్న ఉద్యోగులు ఉన్నారు. వీరిలో విజయవాడ, గుంటూరు నగరాల్లో ఒకటే 4 లక్షల మందికి పైగా ఉన్నారు. ఇక, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటును అమరావతిలో చేస్తుండటమే కాదు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంచనాల ప్రకారం, రాబోయే కాలంలో అమరావతిలోని ఆసుపత్రి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఈఎస్ఐ అవసరాలను తీర్చడానికి, ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు బాగా ఉపయోగపడుతుంది.

## నవంబరు 14 నుంచి

# డిసెంబరు 9 వరకు ప్రజా విజయోత్సవాలు : భట్టి

మొదటి పేజి తరువాయి

మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజా విజయోత్సవాల నిర్వహణపై భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. "పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఇందులో భాగంగా 26 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాం. చివరి రోజైన డిసెంబరు 9 న హైదరాబాద్ నగరంలో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు జరుగుతాయి" అని తెలిపారు.ప్రజా విజయోత్సవాలకు సంబంధించిన కార్యక్రమంలోనే తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 4 పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని డిప్యూటీ సీఎం వెల్లడించారు.తమ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు."తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోవడం, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన, 16 నర్సింగ్ కళాశాలలు,28 పారా మెడికల కాలేజీల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన లాంటి కార్యక్రమాలన్నీ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జరగబోతున్నాయి" అని భట్టి విక్రమార్క వివరించారు. కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను సీఎం రేవంత్ ప్రారంభిస్తారన్నారు.ప్రజా విజయోత్సవాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం విజన్‌ను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గత ఏడాది వ్యవధిలో సీఎం రేవంత్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. "ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న స్కీంలపై ప్రచారం చేస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల వల్ల ప్రజలకు కలుగుతున్న లబ్ధిని వివరిస్తాం" అని భట్టి విక్రమార్క చెప్పారు."మా ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. దాదాపు రూ. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేసింది. మహిళా సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేసింది. ఇవన్నీ ప్రజలకు తెలియజేస్తాం" అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ అంశాల ఆధారంగానే పదవులు ఇచ్చాం... బాధ్యతగా పనిచేయండి

మొదటి పేజి తరువాయి

అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చింది. స్వయంగా ప్రజల నుంచి మీ ఎమ్మెల్యేగా ఎవరిని కోరకుంటున్నారు అని ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుని... ప్రజామోదం ఉన్నవారికే టిక్కెట్లు ఇచ్చాము. ప్రజలు ఆ విధానాన్ని స్వాగతించారు. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో, 57 శాతం ఓట్ షేర్ తో కూటమికి పట్టం కట్టారు. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంబించాం. ముఖ్యంగా తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇచ్చాం. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని 5 ఏళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించాం. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా మన తెలుగుదేశం నిలుస్తుంది. చాలా మంది బూత్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చాము. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తాము. గత 5 ఏళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల ద్వారా మరోసారి అందిరికీ అర్థం అయ్యింది. మీకు పదవులు వచ్చాయి.



మీతో పాటు ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారు. పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో మీరు అవకాశం పొందారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తాం. ఇంకా చాలా మందికి ఆయా కార్పొరేషన్ ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పనిచేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుంది అని చంద్రబాబు నాయుడు అన్నారు. సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే మన నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని పదవులు పొందిన వారికి సీఎం సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని... ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి అనేది కనిపించకూడదని... అప్పుడే ప్రభుత్వంతో పాటు మీకూ మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# పోలీసులుపై పవ(ర్)న్ ఫైర్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు , నిర్లక్ష్యం పై ప్రజల ముందే ఆగ్రహం వ్యక్తం చేసారు.పోలీసులు బాధ్యతగా పని చేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులను పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భీమవరం ప్రాంతానికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడకు చెందిన నాదెండ్ల నిరంజన్ ల కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించిపోయారు. మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషయం బాధించింది. ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వారి తల్లిదండ్రులు సమీపంలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ అధికారులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని తెలిసింది. కనీసం సమాధానం చెప్పకపోగా పోలీసులు మాట్లాడిన తీరు బాగాలేదు. రోడ్డు ప్రమాదంలో బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ తీవ్రమైనది. అంతటి కష్టాన్ని దిగమింగుకున్నారు. ఇద్దరు విద్యార్థుల్లో రేవంత్ బ్రెయిన్ డెడ్ అయితే... ఆయన తల్లిదండ్రులు అవయవదానం చేయడం నన్ను కదిలించింది. అయితే పోలీసులు ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న వైద్యుడు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడం దారుణం. కేసుల భయాలు కంటే రోడ్డు ప్రమాద సమయాల్లో తక్షణ సాయం అవసరం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని తక్షణం ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఘటనా స్థలిలో ఉన్నవారిపై ఉంటుంది. కేసుల భయాల నుంచి బయటకు రావాలి. పోలీసులు ఉన్నతాధికారులు ఈ అంశం మీద అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. క్షతగాత్రులకు తక్షణం వైద్యం అందితే ప్రాణాలు దక్కే అవకాశం ఉంటుంది. కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల నేను క్షమాపణలు చెబుతున్నాను" అన్నారు.

# ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి 'సాగర్'వివాదం

మొదటి పేజి తరువాయి

బోర్డు యాజమాన్యానికి తెలంగాణ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై కేఆర్ఎంబీ ఇరు రాష్ట్రాల అధికారులకు సర్ది చెప్పింది.అయితే ప్రతిరోజు తెలంగాణ డ్యామ్ సిబ్బంది సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారని తెలుస్తోంది. శనివారం కూడా తెలంగాణ అధికారులు యథావిధిగా రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లగా...తెలంగాణ సిబ్బందిని ఏపీ డ్యామ్ సిబ్బంది అడ్డుకోవడంతో జల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.గతేడాది నవంబర్ 28న నాగార్జున సాగర్ కుడికాల్వ నుంచి నీటిని విడుదల చేయడానికి ఏపీ ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రయత్నించారు. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. సాగర్ పదమూడు గేట్ల నుంచి ఏపీ ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నించారు. నీటి విడుదలను అడ్డుకునేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించగా... ఏపీ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వీరి మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. డ్యామ్ కు ఇరువైపులా ముళ్ల కంచెలు వేసి...కొన్ని రోజులు ఎవరినీ అనుమతించలేదు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర జలశక్తి సంఘం, కేఆర్ఎంబీ అధికారులు రంగంలో దిగి పరిస్థితిని చక్కదిద్దారు. సరిగ్గా ఎన్నికల పోలింగ్ రోజున ఈ వివాదం నెలకొనడంపై అప్పట్లో అనుమానాలు తలెత్తాయి. అప్పట్లో ఏపీలో వైసీపీ, తెలంగాణ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. ఇరు ప్రభుత్వాలు స్నేహపూర్వకంగా ఉన్నా జల వివాదాలు పరిష్కారం కాలేదు. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో... కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటు అయ్యాయి. అప్పట్లో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్ కు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ తెలంగాణకు కేంద్ర జల సంఘం కేటాయించింది. అయితే ఈ నిర్ణయం సరిగ్గా అమలు కాలేదు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ విద్యుత్తు కేంద్రాన్ని తెలంగాణ నిర్వహిస్తుంది. అటుగా ఏపీ అధికారులను అనుమతించడంలేదు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 1-13 గేట్లు తెలంగాణ, 14-26 గేట్లను ఏపీ నిర్వహిస్తుంది. కుడి కాల్వ నుంచి ఏపీకి నీళ్లను తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు. అయితే నీళ్ల విడుదల తరచూ రెండు రాష్ట్రాల మధ్య సమస్యగా మారింది. నీటి విడుదలకు కృష్ణా



బోర్డు ఆదేశాలు ఇచ్చినా తెలంగాణ అధికారులు నీళ్లు విడుదల చేయని సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఏపీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.దశాబ్దాల తరబడి సాగర్ డ్యామ్ వివాదం నడుస్తోంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణకు కేటాయించిన వాటా ప్రకాటం నీటిని వినియోగించుకోవడంలో తమను అన్యాయం జరుగుతోందని తెలంగాణ వాదన. ఏపీకి కేటాయించిన వాటాతో పాటు అదనంగా నీటిని తరలించుకుపోతుందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఉమ్మడి నల్గొండ సహా హైదరాబాద్ తాగునీటికి సాగర్ డ్యామ్ కీలకం. అత్యవసర సమయంలో సాగర్ టెయిల్ పాండ్ బ్యాక్ వాటర్ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా తెలంగాణ విద్యుత్ ఉత్తత్తి చేస్తుంది. అయితే పలుమార్పు టెయిల్ పాండ్ కుడివైపు నీటిని ఏపీ ఖాళీ చేసిందనే విమర్శలు ఉన్నాయి.కృష్ణా నదీ జల వివాదాలపై 1969లో కేంద్రం బచావత్ ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసింది. ఈ ట్రిబ్యునల్ 1976 మే నెలలో తుది తీర్పు ఇచ్చింది. కృష్ణా నది బేసిన్ లో 811 టీఎంసీల నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారు. ఉమ్మడి ఏపీలో రాజారావు కమిటీ సిఫార్సుల మేరకు ఏపీ, తెలంగాణకు వేర్వేరుగా నీటి కేటాయింపుల ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మేరకు తెలంగాణకు 293.96 టీఎంసీలు, ఏపీకి 512.04 టీఎంసీలు కేటాయించారు. ఏపీ, తెలంగాణ విభజన అనంతరం కూడా నీటి కేటాయింపులు ఈ ఒప్పందం ప్రకారమే జరుగుతున్నాయి. దీనిపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. నీటి కేటాయింపులో తమకు అన్యాయం జరుగుతోందని వాదన వినిపిస్తుంది. నీటి కేటాయింపుల క్యాచ్ మెంట్ ఏరియా, కరవు ప్రాంతాలు, బేసిన్ జనాభా, సాగు విస్తీర్ణం ప్రకారం జరగాలని తెలంగాణ కోరుతుంది. బచావత్ ట్రిబ్యునల్ నికర జలాల ఆధారంగా అప్పట్లో కేటాయింపు చేసిందని ఆరోపిస్తుంది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులపై సమీక్షించాలని కోరుతుంది.

# తమాషాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.. మీ సంగతి చూస్తా..

మొదటి పేజి తరువాయి




ఇప్పుడున్న పరిస్థితులు గతంలో ఎప్పుడూ తాను చూడలేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితులు రానున్న రోజుల్లో ఏపీలో కనిపించని వ్వను అని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్ని నాశనం చేసిందని ఆరోపించిన ముఖ్యమంత్రి.. రివ్యూల్లో అసలు వ్యవహారాలు బయటప డుతున్నాయంటూ ఆగ్రహిం చారు. ఇటీవల జరిగిన క్యాబినేట్ భేటిలోని కొన్నిఘటనల్ని ఉదహరించిన చంద్రబాబు.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై చర్చ జరిగినట్లు తెలిపారు. వైసీపీ అనుకూల వ్యక్తులు చేస్తున్న తప్పుడు పోస్టుల కారణంగా.. డిప్యూటీ సీఎం, జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ కుతుళ్లు బోరున విలపించారని తెలిపారు. వాళ్లు ఏం తప్పుచేశారని, వాళ్లకు రాజకీయాలతో ఏం సంబంధం అని ప్రశ్నించారు. ఓ డిప్యూటీ సీఎం పరిస్థితే ఇలా ఉంటే ఎలా అన్న చంద్రబాబు.. రాష్ట్రంలో అలాంటి పరిస్థితుల్ని అంతం చేస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో ఏ ఆడబిడ్డల జోలికి వచ్చినా చూస్తూ ఊరుకోమని, గంటలు, రోజుల వ్యవధిలోనే వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. ఫేక్ పోస్టులు పెట్టేవారిని విడిచిపెట్టమన్న చంద్రబాబు.. తమాషాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇకపై వైసీపీ కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టినా వదిలిపెట్టను అంటూ ఆసక్తికర కామెంట్లు చేశారు. వైఎస్ విజయమ్మ, షర్మిళ సహా, వివేకానంద కుమార్తె.. వైఎస్ సునీతా రెడ్డి పైనా.. గతంలో, ఇప్పుడు అనేక పోస్టులు కనిపిస్తున్నాయి. వాటిలో చాలా అసభ్యకర, బూతు పదాలతో పోస్టులు ఎక్కువగా ఉంటుంటాయి. వాటిపై ఇప్పటికే.. వైఎస్ షర్మిళ, సునీతా అనేక సార్లు పోలీసుల్ని సైతం ఆశ్రయించారు. దాంతో.. వారూ ఈ రాష్ట్రం ఆడబిడ్డలేనని.. వారిపైనా ఎలాంటి అసభ్యకర పోస్టులు పెట్టేందుకు సాహసించవద్దని హెచ్చరించారు.ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సీఎం చంద్రబాబు, జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే ఈ ధోరణి కొనసాగుతుందని గుర్తు చేశారు. వివేక చనిపోయినప్పుడు గుండెపోటు అని మొదట నమ్మించారని, తర్వాత అది గొడ్డలి వేటు అని తెలిసాక.. నారాసుర రక్త చరిత్ర అంటూ ప్రచారం చేసారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు.. వారిపై చర్యలు తీసుకోకపోవడమే తాను చేసిన తప్పు అన్న ఆయన.. ఇప్పుడు అలా కాదని, తాను పూర్తిగా మారిపోయానని హెచ్చరించారు.రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు తాము ఎంతో కృషి చేస్తున్నామన్న చంద్రబాబు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగా ఉంటేనే పర్యాటకులు వస్తారని చెప్పారు. అందుకే.. రాష్ట్రంలోని ఆంబోతుల కట్టడి చేస్తాం, వారి కొమ్ములు విరుస్తామంటూ వ్యాఖ్యానించారు. తనని తక్కువ అంచనా వేస్తున్నారని అన్న చంద్రబాబు.. తాను 1995 లో సీఎంగా బాధ్యతలు తీసుకున్నప్పుడు.. వీళ్లంతా గోలీలు ఆడుకునే బచ్చాగాళ్లు అంటూ విమర్శించారు.

# మహా - ఎన్నికల్లో కేసీఆర్ ఉనికి.. ప్రశ్నార్థకం!

హైదరాబాద్: తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రలో కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 20న అక్కడ పోలింగ్ జరగనుంది. అంటే.. మరో పది రోజుల్లోనే ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తి కానుంది. ఇలాంటి సమయంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ప్రస్తావన కానీ, ఆయన పేరు కానీ.. ఎక్కడా వినిపించకపోవడం.. ఆయన తాలుకు ఫొటోలు కూడా కనిపించకపోవడం గమనార్హం. నిజానికి తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా మార్చింది.. జాతీయస్థాయిలో పుంజుకునేందుకే. ఈ విషయాన్ని అప్పట్లో కేసీఆర్ కూడా పదే పదే చెప్పారు. అంతేకాదు.. మహారాష్ట్రలోని తెలంగాణ సరిహద్దు జిల్లాలైన నాందేడ్, గడ్చిరోలి, చంద్రపూర్, యవత్మాల్ లలో బీఆర్ ఎస్ జెండాను కూడా ఎగుర వేశారు. అక్కడి చోటా నాయకులను కూడా పార్టీలోకి తీసుకున్నారు. చిన్న చితక పార్టీలకు మద్దతు కూడా ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇక్కడ పోటీ చేస్తామని కూడా చెప్పారు. దాదాపు 56 అసెంబ్లీ నియోజకవర్గాలకు పైగా ఇక్కడ ఉన్నాయి. అయితే.. ఇదంతా గతం. ప్రస్తుత పరిస్థితిని చూస్తే.. కేసీఆర్ ఎక్కడా కూడా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టలేదు. మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో ఒక్కటంటే ఒక్కస్థానంలోనూ కేసీఆర్ పార్టీ కానీ, ఆయన మద్దతిచ్చే నాయకులు కానీ కనిపించడం లేదు. అంటే.. మహా ఎన్నికల్లో పోటీ చేస్తామని.. ఇక్కడ బీజేపీని, కాంగ్రెస్‌ను బలంగా ఎదిరించి తాము ప్రత్యామ్నాయంగా ఎదుగుతామని చెప్పిన అన్ని మాటలు వృథా అయ్యాయి. పోనీ.. కేసీఆర్ కోసం వేచి చూసిన పార్టీలకు కూడా ఆయన ఎలాంటి మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం. మొత్తానికి బీఆర్ ఎస్ తెలంగాణకే పరిమితం అవుతుందనే సంకేతాలు వస్తున్నాయి.

# అపర భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు..

మొదటి పేజి తరువాయి

ఆరు దశబ్దాల తర్వాత ఈ ప్రాంత బిడ్డకు అవకాశం వచ్చింది లక్షలాది పాలమూరు బిడ్డల ఆశీస్సులు, కురుమూర్తి దయ వల్ల ముఖ్యమంత్రి అయ్యానని తెలిపారు. 900 ఏళ్ల చరిత్ర ఉన్న మన ప్రాంత ఇలవేల్పు కురుమూర్తి ఆలయం అన్నారు. వసతులు,కనీస సౌకర్యాలు లేవు.. కురుమూర్తి ఆలయ అభివృద్ధి కోసం పాలమూరు బిడ్డగా బాధ్యత వహించి 110 కోట్లు కేటాయించానని తెలిపారు. పాలమూరు పుణ్యక్షేత్రాలు మన్యం కొండ, కురుమూర్తి ఆలయాల అభివృద్ధికి కావాల్సిన నిధుల గురించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశిస్తున్నా అన్నారు. 10 ఏళ్లు పాలించిన గత ప్రభుత్వం పరిశ్రమలు తీసుకురాలేదు, ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. పాలమూరు వలసలు ఇంకా కొనసాగుతున్నాయి..ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు, నా జిల్లా అభివృద్ధిని అడ్డుకోకండి, మిమ్మల్ని చరిత్ర క్షమించదని తెలిపారు. పాలమూరు జిల్లాలో నిరంతరం పర్యటించకపోయినా సమీక్షలు చేస్తున్నాను, అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా అన్నారు. అమరరాజా ఫ్యాక్టరిలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని సంస్థను కోరాను, స్థానికులకు 2 వేల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. ఎడారిగా మారిన పాలమూరు పచ్చదనం కోసం నిధులు కేటాయిస్తాం, జిల్లా అభివృద్ధి పై సమీక్షా నిర్వహిస్తా, ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్ట్ టెండర్లు పూర్తి అయ్యాయి.. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. పాలమూరు జిల్లాలో ప్రతి మారుమూల గ్రామానికి బిటీ రోడ్డు వేస్తామన్నారు. పాలమూరు అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.

## శ్రీ మాతా రాజరాజేశ్వరి ఆలయం నిర్మాణానికి సాయం చెయ్యండి

### రైట్స్ లిమిటెడ్ రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ శ్రీ సత్యశ్రీనివాస్ విజ్ఞప్తి!



శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపూర్ (శుభోదయం న్యూస్ ): స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్ శ్రీకంఠపురం - పులమితి రోడ్డులో వెలసి వున్న శ్రీమాతా రాజరాజేశ్వరి ఆలయ శోభాలంకరణ పనులు అమ్మ ఆశీస్సులతో 80 శాతం పూర్తి చేయడం జరిగింది. ఇంతవరకు సహకరించిన దాతలు అందరకి పేరుపేరునా ధన్యవాదములు.కార్తీక మాసంలో కుంభాభిషేకమునకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.21 అడుగుల రాతి ధ్వజస్తంభం, ప్రహరీ గోడ నిర్మాణం, పెయింటింగ్ పనులు, దేవతా మూర్తుల పునః ప్రతిష్ట, శిఖర కలశం, కుంభాభిషేకం, కార్యక్రమాలు ఇంకా జరగాల్సి వున్నాయి. ఈ మిగులు పనులు పూర్తి చేయుటకు ఇంకనూ సుమారు 3.0 లక్షలు అవసరం వుంది. కావున దయగల దాతలు ఎల్లరూ ముందుకు వచ్చి ఈ దైవ కార్యక్రమంలో పాల్గొని తమ శక్తి కొలది తను, మన, ధన, వస్తు రూపేణా విరాళాలు అమ్మకు సమర్పించి ఆ జగజ్జనని ఆశీస్సులు పొందాలని ప్రార్థిస్తున్నాము. శ్రీ రాజకిషోర్ శర్మ,ఆలయ ధర్మకర్త ఫోన్ :9966565354.

## కనురెప్పపాటులో తప్పిన పెను ప్రమాదం దుకాణాలపైకి దూసుకెళ్లిన ఇసుక లారీ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని భోగ్యం వారి పల్లి సమీపంలో జాతీయ రహదారి వద్ద అదుపుతప్పి దుకాణాల పైకి దూసుకెళ్లిన ఇసుక లారీ. ఆ సమయంలో దుకాణాలు మూసి ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



పైగా ఆదివారం అయినందున జనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, కొంతమేర వస్తువులు ధ్వంసం అయినట్లు తెలిపారు.

## కళాకారుల జీవనోపాధి మెరుగు పరిచేలా కార్యాచరణ : శిల్పారామం సొసైటీ చైర్మన్ మంజుల రెడ్డి




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): హస్తకళల అభివృద్ధిని వేగవంతం చేస్తూ కళలు, చేతి పనులు, సంస్కృతికి సంబంధించి వివిధ రంగాల్లోని మహిళలు ,కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి కళాకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు కార్యాచరణ రూపొందిస్తానని ఏపీ శిల్పారామం ఆర్ట్స్,క్రాఫ్ట్స్%ఒ% కల్చరల్ సొసైటీ చైర్మన్ చేరెడ్డి మంజుల రెడ్డి అన్నారు. ఆదివారం రెంటచింతలలో మండల టీడీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవి పొందిన మంజుల రెడ్డికి టీడీపీ నేతలు అభినందన సభ నిర్వహించి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ జీవితాలలో ముఖ్య భాగమైన శిల్పారామంతో హస్త కళలకు, చేతి పనులకు, సంస్కృతికి పునరుజ్జీవనం తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కళాకారుల జీవితాలను మెరుగుపరిచే గొప్ప బాధ్యత గల పదవితో అవకాశం ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ మహిళయైన తనకు రాష్ట్రస్థాయి హోదా కల్పిస్తూ కార్యకర్తలకు గుర్తింపునిస్తున్న తెదేపా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు సదా రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఆమె పాలాభిషేకం చేశారు. తనకు గౌరవం కల్పించటంలో సహకరించిన సోదర తెదేపా శ్రేణులకు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, ఎంపీ కృష్ణదేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను అభినందించి సన్మానించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి,సీనియర్ నేత దండే శివయ్య,సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, సుంకయ్య, రాజ్ కుమార్, తుమ్మకోట లింగా పున్నారావు తదితరులు ఉన్నారు.

## మహిళకు ఆర్థిక సహాయం చేసిన వందేమాతరం టీమ్



తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లా తనకల్లు మండల పరిధిలోని రత్నేనాయక్ తండా కి చెందిన రాజు నాయక్ గారి భార్య యశోద (40) అనే ఆమె తీవ్ర మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం వందేమాతరం టీం దృష్టికి రావడంతో వారికి వందేమాతరం టీమ్ సభ్యుడు కొండ్ల రమేష్ స్పందించి వందేమాతరం టీమ్ తరపున ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి మరియు హాస్పిటల్ ఖర్చులకు గాను 11500 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదలు జరిగిన, అనారోగ్యం తో బాధపడుతున్న వారికోసం, పేదరికముతో చదువు లు చదవలేక వారి చదులకోసం, అనాదలకోసం, ఏ ఆపదవచ్చిన చేదోడు, వాదోడుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఎవరైనా దాతలు ఉంటే ఈ పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదు వాలని ఈ సందర్భంగా టీం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం టీమ్ సభ్యులు బాగేపల్లి అశోక్ పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



తనకల్లు (శుభోదయం న్యూస్): తనకల్లు స్టాక్ పాయింట్లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి బి నరసింహులు యాక్సిడెంట్ లో గత మూడు నెలల క్రితం చనిపోవడం జరిగింది .వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలియజేసి వారికి కొంత ఆర్థిక సాయం గా 15000 రూపాయలు సహాయంగా చేయడం జరిగింది.ఇంతకుముందు స్టాక్ పాయింట్ వద్ద జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు గారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని డిమాండ్ చేశారు చనిపోయిన నరసింహులకు ఒక భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు వీరి పిల్లలు చదువు కోసం ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వం స్పందించి ఈఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే అమలు చేసినట్లయితే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వారికి ఆర్థికంగా ఈ పథకం సహాయపడుతుందన్నారు. అలాగే హమాలీలకు సంబంధించి కూలి రేట్లు ప్రభుత్వ ఒప్పందం ప్రకారం 2023 డిసెంబర్ నాటికి పూర్తి అయినప్పటికీ 11 నెలలు గడుస్తున్న కూలి రేట్లు పెంచుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కూలి రేట్లు పెంచి అగ్రిమెంట్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వేమన్న రైతు సంఘం నాయకులు శివన్న సివిల్ సప్లై యూనియన్ నాయకులు శ్రీరాములు, గంగాధర్, కిష్టప్ప, కొండయ్య, ఫక్రుద్దీన్, శివ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మినీ స్టేడియం నిర్మాణానికి త్వరలో చర్యలు

### 2027లో ఏపీలో నేషనల్స్ గేమ్స్ నిర్వహించేలా సీఎం ప్రణాళిక : శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

### సీఎం ఆశయాలకు అనుగుణంగా శాప్ విధులు : ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి





కావలి, (శుభోదయం న్యూస్) :అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కావలి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడుతున్నట్లు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ఆదివారం కావలిలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన సబ్ సెంటరును శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తో కలిసి సందర్శించారు. ముందుగా ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేసిన ఛైర్మన్ ను స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు సత్కరించారు. మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రణాళికలను శాప్ ఛైర్మన్ కు ఎమ్మెల్యే వివరించారు. స్టేడియంను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కావలి క్రీడాప్రాంగణం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సహకారంతో త్వరలో మల్టీపర్పస్, మినీ స్టేడియం నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. ఖేలో ఇండియా ద్వారా నిధులు సమకూరుస్తామని, త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో క్రీడా సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దానిలో భాగంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడావికాస కేంద్రాలు, స్టేడియంల నిర్మాణాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు చేపడుతున్నామని అన్నారు. 40శాతం నుంచి 90 శాతం వరకూ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 2019లో వైసీపీ హయాంలో క్రీడారంగానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. కేవీకే భవనాలు, స్టేడియం నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం రానున్నదని, రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన అన్ని కేవీకేలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రా క్రీడాకారులు రాణించే దిశగా కసరత్తు చేస్తామని అన్నారు. పారిశ్రామికవేత్తలు, దాతలు ప్రోత్సహిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలు లభిస్తాయని అన్నారు. క్రీడాకారుల భద్రతకు భరోసాగా యూనిఫాం ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉండేలా చేస్తామన్నారు. క్రీడా ప్రోత్సాహకాలు, క్రీడా సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2027లో ఏపీలో నేషనల్స్ గేమ్స్ నిర్వహించేలా సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా శాప్ పనిచేస్తున్నదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. దానిలో భాగంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు డీఎస్ఏల పర్యటన చేస్తున్నారని, క్రీడాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని అన్నారు. క్రీడాభివృద్ధికి శాప్ ఛైర్మన్ కృషి అభినందనీయమని అన్నారు. కావలి మినీ స్టేడియంపై శాప్ ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఆ దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాప్రాంగణం, మినీ స్టేడియం నిర్మాణానికి నావంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. కావలి నియోజకవర్గాన్ని క్రీడాపరంగా అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కావలి ఎమ్మెల్యే స్వీయ నిధులతో నిర్మించిన 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండా, 'ఐ లవ్ కావలి' సెల్ఫీ పాయింట్ ను శాప్ చైర్మన్ సందర్శించి, ఎమ్మెల్యే తో సెల్ఫీ ఫోటో దిగారు. మహనీయుల చిత్ర పటాల గ్యాలరీ, ఇప్పటివరకు కావలి నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన వారి ఫోటోలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, సిద్ధు, క్రీడాకారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలకు రూ. 2 లక్షలు ఆదాయం సంపాదించవచ్చు అంటూ......

### గోమాతలని అమ్ముతూ మోసాలు చేస్తున్న హైదరాబాద్ గోశాల యాజమాన్యం.....




అనకాపల్లి జిల్లా, చిన్నమ్మాకవరం గ్రామం,(శుభోదయం న్యూస్ ), స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి : హైదరాబాద్ లో గల గోశాల యజమాని అయ్యిన డాక్టర్. మల్లికార్జున రావు అక్కడ గోశాల నడుపుతూ గోవులతో వ్యాపారం చేస్తూ గోవు ఇవ్వవలసిన పాల ఉత్పత్తి కంటే ఎక్కువ రావడానికి మాదాక ద్రవ్యం ఇస్తూ గోవులని హింస పెడ్తున్నారు. అలాగే గోశాల పెట్టుకోవాలి అని అనుకున్నవాళ్ళు మమల్ని సంప్రదించండి అని ఒక వాట్స్ అప్ ఫేక్ వీడియో ఒకటి తయారు చేసి అప్లోడ్ చేసారు. గోశాలకి పెద్ద మొత్తం లో పెట్టుబడి పెట్టించి ఒక్కో అవుకి 1,20,000/- రూపాయలు తీసుకుని గుజరాత్ మరియు రాజస్థాన్ నుంచి గిరి ఆవులు తెప్పిస్తాము అని చెప్పి అయ్యన దగ్గర ఉన్న క్షీణింపబడిన ఆవులను పంపిస్తున్నారు. వాటికీ పాలు ఎక్కువ ఇవ్వడం కోసం ఇంజక్షన్ అలవాటు చేసి గోవులు ఆరోగ్యం పాడై త్వరగా చనిపోయేల చేసి గోశాల పెట్టుకునే వాళ్ళని మోసం చేస్తున్నారు. ఇలా అయ్యన ఆరుగురు చెత గోశాల పెట్టించి మోసం చేసారు. గోశాల పెట్టిన ఏడాది లోపు ఆవులు అన్ని చనిపోయేలా అమ్ముతున్నారు. మాములుగా ఒక గిరి ఆవు పూటకి 4-5 లీటర్లు పాలు ఇస్తుంది కానీ వీలు ఇంజక్షన్ ఇచ్చి ఆవుకి 7-8 లీటర్లు వచ్చేలా చేస్తున్నారు. ఆలా ఇంజక్షన్ ఇవ్వడం వల్ల ఆవు రక్తం పాలు రూపంలోకి మారి ఇవ్వడం వల్ల ఆవులోని బలం క్షీణించి ఎక్కువ కాలం బ్రతకవు. ఇలా అయ్యన దగ్గర బాధింప పడిన వాళ్ళు హైదరాబాద్ పోలీస్ గ్రీవెన్స్ సెల్ లో కేసు నమోదు చేసి విచారించి మాకు న్యాయం చెయ్యమని సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ గారికి అర్జీ పెట్టారు. అలాగే అనకాపల్లి జిల్లాలోని చిన్న మాకవరం గ్రామంలో కూడా ఆయన బాధితులు శ్రీ శ్రీనివాస సత్య ప్రభ గోశాల వాళ్ళు ఉన్నారు వారు కూడా అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ కి అర్జీపెట్టి న్యాయం చేసిపెట్టమని ప్రాధేయ పడ్డారు.



## దిగువతోట్లి పల్లిలో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం



తనకల్లు (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం తెలుగుయువత కావడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోదిగువతొట్లిపల్లి పంచాయతీ, దిగువతొట్లపల్లి ఎస్ సి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వా నమోదు కార్యక్రమం జోరుగా సాగింది.ఈ కార్యక్రమంలో తెలుగుయువత షేక్ మహబూబ్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, వేమనారాయణ, అనిల్,కిష్టప్ప, గంగులప్ప, అజయ్, నారప్ప, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సభ్యత్వ నమోదు



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర, (శుభోదయం న్యూస్ ): కదిరి నియోజవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారి సూచనల మేరకుకొక్కంటి క్రాస్ ఎస్సీ కాలనీ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా సాగింది. ఎస్సీ నాయకుడు పులికంటి నరసింహులు ,జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సభ్యత్వం నమోదు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు చెందిన ముఖ్యంగా వెహికల్ నడిపేటోళ్లు ఫోర్ వీలర్స్ టూవీలర్స్ ఆటోలు బులోరా ఐచర్ ఆర్టిసి బస్సు తోలే డ్రైవర్లు క్లీనర్లు ప్రత్యేకంగా ఈ సభ్యత్వం చేసుకోవాలని సహజ మరణం మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల రూపాయలు వర్తించే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు చేపట్టింది అదేవిధంగా కదిరి నియోజకవర్గంలో రాష్ట్రంలోనే మొదటి



స్థానంలోకి తేవాలని మన గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారి పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించే విధంగా ఉండాలని మొదటి స్థానంలోకి తేవాలంటే 17 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జులు ముఖ్య నాయకులు పాల్గొని ఈ సభ్యత నమోదును స్పీడ్ పెంచాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ బూత్ కన్వీనర్ సుబ్బయ్య యూనిట్ ఇంచార్జ్ వెంకటరమణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులికంటి నరసింహులు అమర్నాథ్ హరినాథ్ వలి సిద్దిరామయ్య ఆదినారాయణ చిన్నయప్ప రమణ వెంకటేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెండేకల్ ఆర్ఎస్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....

### పాఠశాలకు ప్రింటింగ్ జిరాక్స్ మిషన్ ను అందజేసిన పూర్వ విద్యార్థులు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలో ని ఆర్ ఎస్ పెండేకల్ లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 సంవత్సరం నుంచి 1993 సంవత్సరం వరకు(1992బి93 పదో తరగతి) చదివిన విద్యార్థులు ఆదివారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత అలనాడు వారు చదివిన పాఠశాలలో వారికి విద్య నేర్పిన గురువుల సమక్షంలో సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూజా కార్యక్రమాలతో జ్యోతి ప్రజ్వల వెలిగించి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కలయికను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, ఆనాటి గురువులైన పెద్ద తెలుగు బోధకులు షేక్. హుసేన్ సాహెబ్,డ్రాయింగ్ మాస్టార్ గోపాల్ శర్మ,పాఠశాల లైబ్రేరియన్ బోధకులు రాముడు,గణిత బోదకులు పెండేకల్ గంగన్న తదితర గురువులకు పూల మాలలు వేసి శాలవాలతో సత్కరించి పాఠశాల మేమేంటోలను అందజేసి వారి గురువులను ఘనంగా సన్మానించారు.పూజా కార్యక్రమాల తర్వాత వారితో పాటు పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు తొమ్మిది మంది మరణించిన వారిని గుర్తు చేసుకుని మరణించిన తొమ్మిది మంది పూర్వ విద్యార్థులకు అశృనివాళులర్పించారు.పూర్వ విద్యార్థుల కలయిక సందర్భంగా పాఠశాలలో నిరంతర సేవలకు పాఠశాలకు బహుమానంగా పూర్వ విద్యార్థులు ప్రింటింగ్ ప్రెస్, జిరాక్స్ ప్రింటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1980 లో మాకు చదువుతో పాటు సమసమాజంలో నిత్యం జరుగుతున్న అంశాలను క్షుణ్ణంగా వివరించిన వైనం మాకిప్పటికి గుర్తుండి పోయాయాయని మేము మా జీవితంలో ఏస్థాయిలో ఉన్నా, ఏ రంగంలో ఉన్నా, ఎంతటి ఉద్యోగంలో ఉన్నా, మేమెంత పొజిషన్ లో ఉన్నామంటే కారణం,మాకు చదువు నేర్పిన గురువుల వలనే అని ఆ గురువులు నేర్పిన క్రమశిక్షణ గుణ పాఠాలే మాకు మా జీవితంలో నేర్పిన గొప్ప పాఠాలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అలనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు,రాంపల్లి,రాంకొండ, ఆర్ ఎస్ పెండేకల్, పెండేకల్ ఆర్ ఎస్. ఇందిరాంపల్లి,చనుగొండ్ల, మారెళ్ల, బొంది మడుగుల, నల్లగుండ్ల, ముక్కెళ్ళ,తుగ్గలి పలు గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు సతి సమేతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల బొజ్జమ్మ పదివి పై హర్షం.. ఆకుల గోరంట్ల....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): దేవనకొండ మండలం కప్పట్రాళ్ల బొజ్జమ్మ కు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వడం పట్ల తుగ్గలి మండలం పెండెకల్లు ఆర్ ఎస్ కు చెందిన టీడీపీ కార్యకర్త ఆకుల గోరంట్ల ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుల గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ని నమ్ముకున్న ప్రతి కార్యకర్త కు అండగా ఉంటారన్నారు. అందుకే కార్యకర్తలు టీడీపీ కు సైనికులు గా పనిచేస్తారన్నారు

# .సాగు, తాగునీరుకు పూర్తి పరిష్కారం తీగలేరు తోనే



ఎర్రగొండపాలెం ఇంచార్జి- కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : పుల్లలచెరువు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం ఆదివారం మండలంలోని కాలువ పరివాహక ప్రాంత గ్రామాలైన కాశి కుంట తండా నుంచి , కొమరోలు, ఎంద్రపల్లి, మా ల్లా పాలెం, మరియు తండాలు, రాచకొండ,వెంక రెడ్డి పల్లి, ఆర్ ఉమ్మడివరం పుల్లలచెరువు వివిధ గ్రామాలలో ప్రాజెక్టు ఆవశ్యకత గురించి రైతులతో ముచ్చటించారు, అనంతరం విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు టిసి హెచ్ చెన్నయ్య మాట్లాడుతూ, వెలుగొండ ప్రాజెక్టు అంతర్గత భాగమైన 5 బ్లాక్ ను కాలును ఎర్రగొండపాలెం మండలం లోని వీరయ్యపాలెం వరకు కాలువ పూర్తి అయినదని పుల్లలచెరువు చిన్న కండ్లేరు చెరువు వరకు చేయవలసిన ఆగిపోయినవని గత ప్రభుత్వంలో కాలువ సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు, అనంతరం ప్రభుత్వం టీవీ5 గురించి ఎటువంటి చర్యలు చేపట్టలేదు, సర్వే నివేదిక ప్రకారం సుమారు 80 కోట్లు అవుతాయని నివేదిక పంపారు, ఈ ప్రాజెక్టు కాలువ పూర్తి అయితే దాదాపు 11,500 ఎకరాలు సాగులోకి వస్తుందని త్రా గు నీరు కూడా 50,వే ల నుండి 60 వేల జనాభాకు తాగునీరు అందుబాటులోకి వస్తుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే ఈ కాలువ పనులు కోసం రాబోవు బడ్జెట్ సమావేశంలో నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి గురునాథం మాట్లాడుతూ, గతంలో కూడా సాగర్ ప్రాజెక్టు జలాలు పుల్లలచెరువు మండలానికి దాపులో ఉన్నప్పటికీ కూడా నోచుకోలేదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కూడా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు టీవీ5 కాలువ పోరాటం ద్వారా సాధించుకునే పరిస్థితి నెలకొన్నదినే అన్నారు , వర్షాభావం మీద ఆధారపడి పంటలు పండించుకునే పరిస్థితి ఉన్నదని భూగర్భ జలవాలు పడిపోవటం వల్ల బోర్ల మీద ఆధారపడి పంటలు పండించుకునే పరిస్థితి నేటికి జరుగుతుందన్నారు , వేసవిలో మంచినీరు కూడా దొరకక నేటికీ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి మంచినీటి కోసం ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చు పెడుతుంది, అదేవిధంగా ప్రభుత్వం మంచినీటి దాహార్తి తీర్చేందుకు, ముటుకులల్లో సమ్మర్ స్టోరేజ్ కి కోట్లు రూపాయలు ఖర్చు పెట్టిందని నేటికీ కూడా సమ్మర్ స్టోరేజ్ ద్వారా 44 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించే దానిలో విఫలమైందని , పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తీగలేరు కాలువ పనులు చేపట్టినట్లయితే మండలం కరువు కాటకాల నుండి పూర్తిగా విముక్తి చెందుతుందన్నారు , పెరుగొండపాలెం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బాణాల రామయ్య మాట్లాడుతూ, రైతుల నష్ట బారిన పడకుండా రైతులను ఆదుకోవాలని ప్రతి రైతు కు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వం పంట ల భీమా సొమ్ము ప్రభుత్వం మే ఆదుకోవాలని కోరారు, రాష్ట్ర లో పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి ప్రాజెక్టు పరిధిలో పునరావస గ్రామాల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# హలో మాదిగ-చలో
# అనంతపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): సుప్రీం కోర్ట్ లో ఎస్ సి వర్గీకరణను విజయవంతం చేసినా మన అభినవ అంబేద్కర్ మాన్య మంద కృష్ణ అన్నగారు నవంబర్ -16 న అనంతపురం విచ్చేయుచున్న శుభ సందర్భములో కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం నుండి జన సమీకరణ చేయడానికి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఉమ్మడి



అనంతపురం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి. ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఇ ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు.మాదిగ ఉపకులాల బిడ్డలకు వందేళ్ళ బంగారు భవిష్యత్తుకు 30 ఏళ్ళ (1994-2024) ఉద్యమ పోరాట ఫలితంగా భారత దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీమ్ కోర్టు 7 గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన సంచలన తీర్పు ద్వారా వర్గీకరణ సాధించి మొట్టమొదటిగా మన ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న అలుపెరగని పోరాటాల వీరుడు మాదిగ జాతి యుగ పురుషుడు మన మంద కృష్ణమాదిగ అన్నకు అపూర్వమైన ఘన స్వాగతం పలకడానికి తనకల్లు మండలం నుంచి పార్టీలకు,వర్గాలకు అతీతంగా ఐక్యమత్యంతో కదలి అనంతపురం నగరంలో విజయోత్సవ ర్యాలీ అనంతరం లలిత కళా పరిషత్ నందు సభ జరుగుతుంది.కావున ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న మాదిగ, రెల్లి ఉపకులాల ప్రజలు వేలాదిగా పాల్గొని మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, ఎం ఈ ఫ్ జిల్లా అధ్యక్షులు గూనివాండ్ల నాగేంద్ర నాథ్,కదిరి నియోజకవర్గం అధ్యక్షులు మద్దిగాళ్ళ విశ్వనాథ్ %వీ=హూ% సీనియర్ నాయకులు పారేసు, శంకర, చిన్నప్ప, చంద్ర, నరేష్,సురేష్,రామచంద్ర,గంగాధర్, మండల అధ్యక్షలు గంగరాజు,ఉపాధ్యక్షులు మహేష్,ప్రచార కార్యదర్శి ఆనంద్ బాబు, నల్లప్ప ,చిన రాముడు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని తులసి నాయక్ తండాకు చెందిన మూడే రమేష్ నాయక్ జీవనోపాది కోసం తాడిపత్రి బండలు ప్యాక్టరిలో పనిచేస్తూ ప్రమాదవశాత్తూ మరణించడం జరిగింది.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు,చాలా పేదకుటుంబం . ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు కొండ్ల రమేష్ మరియు నరసింహులు మృతిని భార్యకు శనివారం మానవతా దృపదంతో పది వేలు రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ్ల నరసింహులు మాట్లాడుతూ :-మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ శానుభూతిని తెలియజేస్తూ మృతిని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు, పిల్లలను చూస్తుంటే మనసు తరుకుపోతుందన్నారు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వర,జయకుమార్ నాయక్, మహేష్ నాయక్ పాల్గొన్నారు.

# నూర్ బాషా దూదేకుల మస్లీం సంక్షే సంఘం కార్యవర్గం



యర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్ ): చదువులు ఉద్యోగాల విషయంలో తమ మతవిశ్వసాలకు భిన్నంగా దూదేకుల కులస్థులంత ఎదుర్కొంటున్న ప్రధానా సమస్యఅని ప్రకాశంజిల్లా నూర్ బాష సంఘం అధ్యక్షులు షేక్ మీరావలి అన్నారు ఆంధ్రప్రదేశ్ నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం తరుపున ప్రకాశంజిల్లా శాఖ పర్యవేక్షణలో యర్రగొండపాలెం నూర్ బాష దూదేకుల సంఘం కమీటీ పట్టణంలోని మాచర్ల రోడ్ నందుగల ముస్లీం షాదీఖానాలో నూతన కార్యవర్గాన్ని ఎర్పాటు చెయడం జరిగింది ....ఈ సమావేషానికి ప్రకాశంజిల్లా నూర్ బాషసంఘం అధ్యక్షులు కార్యదర్శులు మరియు కమీటీ సంఘం వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు . వారి అధ్వర్యంలో జరిగిన సమావేశానికి మండలంలోని పలుగ్రామాలనుంచి నూర్ బాష దూదేకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు , పలు సూచనలు సమాలోచనల అనంతరం అందరి అమోద యోగ్యంతో యర్రగొండపాలెం పరిధి కమీటిని ఎన్నుకున్నారు ....అధ్యక్షునిగా పెద్దనాగూరు , ప్రధానా కార్యదర్శిగా కే. లాలుసాహేబ్ లతో పాటు పలువురిని నియమించారు , ఈ కార్యాక్రమానికి ప్రకాశంజిల్లా నూర్ బాష సంఘం అధ్యక్షులు షేక్ మీరావలి ,ఒంగోలు పార్లమెంట్ కన్వీనరు వలీ , ప్రధానాకార్యదర్శి కాశీం పాల్గొన్నారు.

# కండలేరు నూతన ఎస్ఐగా రామకృష్ణ




నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) :నెల్లూరు జిల్లా రాపూరు మండలం కండలేరు డ్యామ్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా డి.రామకృష్ణ నియమితులయ్యారు.ఈ మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో కండలేరులో పనిచేస్తున్న ఎస్ఐ కిషోర్ బాబు అల్లూరుకు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో వీ.ఆర్ లో ఉన్న రామకృష్ణ చార్జ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు.అసాంఘిక కార్యక్రమా లు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఏదైన సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఇటీవల కాలం వరకు పొదలకూరు ఎస్ఐగా పని చేసిన రామకృష్ణ అందరి మన్ననలు పొందారని,ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని అక్కడి ప్రజల ప్రశంసలు.స్థానిక పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న
# ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డా"చదలవాడ



నరసరావుపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): నియోజకవర్గం కోటప్పకొండలో కాపు సత్రం నందు 25 వ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. హాజరైన ఎంపీ ఎమ్మెల్యేలకు నరసరావుపేట నియోజకవర్గ శ్రీ కృష్ణదేవరాయలు ట్రస్ట్ సభ్యులు వారిని ఘనంగా ఆహ్వానిచారు అనంతరం శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహన్ని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు పరిపాలన దక్షకుడే కాదు సకల కళా వల్లభుడు వారు ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమే దేవాలయాల అభివృద్ధిలో చూపించిన కళా ప్రపంచ స్థాయిలో నిలిచిందన్నారు మహనీయుల నుండి చూడాల్సింది కులము మతమో కాదు వారు సాధించిన ఘన కీర్తిని అని తెలియజేశారు.నరసరావుపేట ఎమ్మెల్యే డా"చదలవాడ మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో రాజులకే రారాజు శ్రీకృష్ణదేవరాయలు అని మనదేశ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే రాయల వారి కాలం నుండి పరిపాలన గుర్తు చేసుకోవాలని రత్నలను రాసులుగా కింద పోసి అంగళ్ళలో అమ్మేవారు పరిపాలనక దక్షతకు దిక్సూచి కృష్ణదేవరాయలు అని అన్నారు దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన మగధీరుడు కాపు జాతికే వన్నెతెచ్చిన గొప్ప మహారాజు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గ కాపు సోదరులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఎం రాధా కృష్ణ




చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గా యం. రాధాకృష్ణ ను నియమించారు. ఈ రోజు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి 50 నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించారు. ఈ నియామకాలలో భాగం గా పల్నాడు జిల్లా లోని చిలకలూరిపేట సమన్వయకర్త గా 2019, 2024 ఎన్నికల్లో చిలకలూరిపేట శాసనసభా నియోజకవర్గం నుండి పోటీ చేసిన రాధాకృష్ణ ను నియమించారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా దూండీ నియామకం పట్ల
# హర్షం వ్యక్తం చేసిన మెంటా, డివి, పందిటి, తడికమల్ల



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్య యువ నాయకులు దూండీ రాకేష్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించిన సందర్భంగా హర్షం తెలిపిన టిడిపి నాయకులు మెంటా నరసింహారావు, డివి మనోహర్, డి వి మనోహర్ పందిటి హరీష్, తడికమల్ల సుబ్బారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు పెద్ద పీట వేస్తుందని వారన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని తెలుగుదేశం నాయకత్వం సముచిత స్థానం కల్పిస్తుందని అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ దూండీ రాకేష్ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే అందరికీ అర్థమవుతుందని వారన్నారు. దూండీ రాకేష్ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు ఏ చిన్న ఆపద వచ్చిన వెంటనే ఆయా ప్రాంతాలకు వెళ్లి వారికి అండగా నిలవడం, వారి కష్టాలను తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి తెలియపరచడం తద్వారా సమస్యలను పరిష్కరించడం లో ఆయన కృషి అభినందనీయం అని అన్నారు. దుండి రాకేష్ ను అభినందించిన వారిలో కోట నరసింహారావు, ముప్పసాని రాఘవ, దర్శి వాసు, కనమర్లపూడి వాసు పోకూరి ప్రసాద్, గునుపూడి శ్రీకాంత్, తడికమల్లహరి, గాదంశెట్టి శ్రీనివాసులు, కోట సురేష్ బాబు, కోట రమేష్ బాబు, ఈనాడు గోపాల్, గోపాల్ డ్రెస్సెస్ హరి, హీరో జెంట్స్ షోరూమ్ నారాయణస్వామి, తబీసీలు అంబేశ్వరావు, సరాబుచంద్ర తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం
# పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకున్న విద్యార్థులు



యాడికి, మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): పాత తీపి గురుతులను గుర్తుకు తెచ్చుకోవడానికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంటూ ఆ పాత రోజులను గుర్తుకు చేసుకుంటూ తమకు చదువు చెప్పి ప్రయోజకులుగా మారడానికి సహకరించిన గురువులను పూజించడం జరిగింది. యాడికి మండల కేంద్రంలో దాదాపు 44 సంవత్సరాల తర్వాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వపు ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి, సుబ్బారెడ్డి, శేషప్ప, యాడికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. దాదాపు 44 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం వచ్చిన చిన్ననాటి మిత్రులకు మంచి విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివ షణ్ముఖ రెడ్డి,ధ్రువ నారాయణ,భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి,సారెడ్డి రామ శేఖర్ రెడ్డి,శివ,దేవేంద్ర నాయుడు,ఆదిశేషయ్య లక్ష్మిరెడ్డి,మద్దాల ఈశ్వరయ్య,భాస్కర్ రెడ్డి,నజీర్,భువనేశ్వరి, కుల్లాయమ్మ, వెంగమాంబ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్టంలో సత్త చాటిన
# యాడికి,గుత్తి డాన్స్ అకాడమీ బృందం....



యాడికి మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) హైదరాబాద్ లోని సరస్వతి పరిషత్ ఆడిటోడియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శనలో గుత్తి కి చెందిన ఆర్.ఆర్ డాన్స్ బృందం సభ్యులు సత్తా చాటారు.కార్తీకమాస నాట్యోత్సవం మరియు బాల దినోత్సవ సంబరాల లో భాగంగా ఇంగ్లీష్



బుక్ ఆఫ్ రికార్డ్ నమోదుకై నిర్వహించిన నాట్య ప్రదర్శనలో ఆర్.ఆర్ డాన్స్ బృందం డాన్స్ మాస్టర్ రవి స్టూడెంట్స్ గుత్తి పట్టణానికి చెందిన రాహుల్, యాడికి మండలం చందన గ్రామానికి చెందిన జి.భార్గవ నాయుడు, రితిక,షార్వానంద్,భార్గవ్, లు తమ సత్త చాటారు.ఈ సందర్బంగా డాన్స్ మాస్టర్ రవి మాట్లాడుతూ విశ్వ ఆర్ట్స్ ఆర్కే కలర్ ఫౌండేషన్ వారు నిర్వహించిన నృత్య ప్రదర్శనలో ఇంగ్లీష్ బుక్ ఆఫ్ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.గెలుపొందిన వారికి సరస్వతి పరిషత్ ఆడిటోరియం ఫౌండర్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం



విజయవాడ: (శుభోదయం న్యూస్) : చిట్టి గూడూరు సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం ఆదివారం సందడిగా జరిగింది. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఈ వేడుకలకు నవ్యాంధ్ర అసెంబ్లీ తొలి డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# పెదపూడికి శుభాకాంక్షలు తెలిపిన కనపర్తి!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ను కొండపి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ ఆదివారం కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ బాబు చంద్రబోస్ రమేష్ శ్రీనివాస రావు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మనోబంధు సేవలను విస్తరిస్తా
# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):మనోబంధు ఫౌండేషన్ సంస్థను ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా విస్తరించడం జరుగుతుందని డాక్టర్ సత్య నిర్ధారణ, డాక్టర్ నరసింహులు, శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలతో సమావేశములో కార్యాచరణ ప్రణాళిక పై చర్చలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మనోబంధు సేవలను విస్తరించడానికి కార్యక్రమ ప్రణాళికలను సంసిద్ధం చేస్తున్నట్లు వారి తెలిపారు. మానసిక బాధితుల పునరావాసం కల్పించడానికి ఏపీలోని అన్ని జిల్లాలలోనూ స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేయడానికి మనోబంధు ఫౌండేషన్ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన సత్య నిర్ధారణ నిర్వహించారు. తదుపరి వివిధ స్వచ్ఛంద సంస్థలతో ముఖాముఖిని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రహదారి మానసిక బాధితులకు పునరావాస కార్యక్రమాలు నిర్వహించేలా ఉత్తేజాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ మూడవ తేదీన ధర్మవరంలోని పోలా ఫంక్షన్ హాల్లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మనోబంధు కవిత శీర్షికను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా మనో బంధు కన్వీనర్ గా బిరే శ్రీరాములు ఎంపిక కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, పరిష్కార దిశలో అందరూ నడవాలని తెలిపారు. తదుపరి గుంతకల్ నుండి రాధా మహిళా మండలి తులసి భాయ్ కూడా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న దృక్పథంతో అందరూ వెళ్లాలని తెలిపారు. అనంతపురం పాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామప్ప మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ రాయచోటి లో జరిగే స్వచ్ఛందల సంస్థల సమావేశంలో మరింత చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా జాతీయస్థాయిలో వీటిని పరిచయం చేయడానికి కడప నగరంలో డిసెంబర్ 8వ తేదీన సామాజిక చైతన్య సంస్థ వారిచే ప్రజాసంఘాల స్వచ్ఛంద సంస్థల నేషనల్ వర్క్ షాప్ లో తెలియజేస్తామని తెలిపారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.మానసిక బాధితుల యొక్క సమాచారం ఎవరికైనా తెలిసి ఉంటే శ్రీరాములు సెల్ నెంబర్ 73308004832 తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, తులసి బాయ్, రామప్ప, రోటరీ క్లబ్ నరేందర్ రెడ్డి, జయసింహ, వేణుగోపాల్, రమేష్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 70 దరఖాస్తులు : తాసిల్దార్ సురేష్ బాబు




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం రూరల్, అర్బన్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఓటర్ నమోదు కార్యక్రమంలో 70 దరఖాస్తులు రావడం జరిగిందని ధర్మవరం ఎమ్మార్వో (ఎఫ్ఎసి) సురేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిఓ మహేష్ ఆదేశాల మేరకు రెండవ రోజు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో రెండవ రోజున నియోజకవర్గంలో ఫారం -6 లో 43, ఫారం-7 లో 11, ఫారం-8 లో 16 వెరసి 70 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిందని తెలిపారు.తదుపరి ఎమ్మార్వో సురేష్ బాబు వివిధ పోలింగ్ నమోదు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలను తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిటి ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి



### తాసిల్దార్ (ఎఫ్ ఎ సి) సురేష్ బాబు

ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు మండలములోని వివిధ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ (ఎఫ్ ఎ సి) సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక లో భాగంగా ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా గ్రామసభలలో సంబంధిత అధికారులు ఉంటారని, ప్రజలు తమ యొక్క సమస్యలను ఏవైనా సరే తెలుపుకునే అవకాశం తో పాటు దరఖాస్తును ఇస్తూ తమ ద్వారా రసీదును కూడా పొందవచ్చునని, అనంతరం ఆన్లైన్లో నమోదు చేసి, విచారణ తర్వాత షెడ్యూల్ తేదీ ప్రకారం పరిష్కరించబడునని తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో గ్రామ సభల యొక్క వివరాలను సంబంధిత సచివాలయం, వీఆర్వోల ద్వారా తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఈనెల 12న దర్శనమల, 13న నేలకోట, 14న మల్లా కాలువ, 15న ఏలుకుంట్ల, బుడ్డారెడ్డిపల్లి, 19న రావుల చెరువు, 20న తుమ్మల, సుబ్బారావు పేట, 21న పోతుల నాగేపల్లి, 22న గోట్లూరు, 26న చిగిచెర్ల, 27న రేగాటిపల్లి ,28న కునుతురు, 29న ధర్మవరంలో ఉంటుందని తెలిపారు.

## ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకం ద్వార నేటితరం వారికి తెలుస్తుంది

### శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ




శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీక్రిష్ణదేవరాయలు పాలనలో రాయలసీమలో ప్రజల కోసం అనేక దేవాలయాలు, చెరువులు, బావులు నిర్మించబడినాయని, జిల్లాలోని హైమావతి, లేపాక్షి, పెనుకొండ, కదిరి ప్రాచీన దేవాలయాల వైభోగం ,ప్రశస్తి గురించి పుస్తక రచయిత మైనాస్వామి విపులంగా రాసినటువంటి పుస్తకం ఆవిష్కరణ ద్వారా ప్రపంచానికి తెలియపరుస్తుందని శ్రీసత్యసాయిజిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెల్పారు.మైనాస్వామి రచయితగా ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం పుట్టపర్తిలోని సాయిఆరామంలో ఘనంగా నిర్వహించారు.ప్రాచీన ఆలయాల వైభోగం అనే పుస్తకఆవిష్కరణ కార్యక్రమం ఆచార్య అధ్యక్షతన జరిగింది. ఈపుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలోపాల్గొన్న శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతు రాయలపాలన ఎంతో ఆదర్శంగా జరిగిందని,వజ్రవైడూర్యాలు రాసులు పోసి అమ్మారని చరిత్ర చెబుతోందని,ప్రజలకు ఆయన అందించిన పాలన నేటితరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.రాయలసీమ లో అనేక ఆలయాలు ప్రచస్తి పొందాయని,శ్రీసత్యసాయిబాబకు ప్రపంచంలోని 150దేశాలలో దేవాలయాలు ఉన్నాయని తెల్పారు.రాయలసీమలో వెంకటేశ్వరస్వామి దేవాలయం,శ్రీశైలబ్రమరాంభమల్లికార్జున దేవాలయం,మహానంది దేవాలయం,సూర్యదేవరదేవాలయం,లేపాక్షి,హేమావతీ,కదిరి లక్ష్మినరసింహస్వామి దేవాలయం,పెనుకొండ లో అనేకదేవాలయాలు ప్రశస్తి పొందాయన్నారు.ఈదేవాలయాల నిర్మాణంలో అప్పటికే సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలుస్తోందన్నారు.ఈకార్యక్రమంలో వేదవ్యాస్ ,బాలసుబ్రమణ్యం,కోటాసత్యం,శ్రీనివాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచా ర్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రాఘవేంద్ర, శివరాం, నాగార్జున, నరేంద్ర మాట్లాడుతూ2003-04 సంవత్సరపు బ్యాచ్ సంబంధించిన తాము 90 మంది ఒకే చోట కలవడం ఎంతో సంతోషాన్ని ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు. ఆనాటి తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకుంటూ తిరిగి గురువులను కలవడం ఒక అపూర్వ సంఘటనగా ఉందని వారు తెలిపారు. నేడు పూర్వ విద్యార్థుల ఆయన మేము గురువులు తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా గురువులను మరోసారి ఒకే వేదిక మీద కలవడం మాకు చక్కటి ఉత్సాహంతో పాటు గర్వంగా ఉందని తెలిపారు. 90 మంది విద్యార్థులు వేదిక మీద ఆనాటి పాఠశాలలో తాము నేర్చుకున్న జ్ఞాపకాలను వారు మాట్లాడారు. తదుపరి పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, మాజీ హెడ్మాస్టర్ శ్రీనివాసులురెడ్డి, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ, సైన్స్ టీచర్ సంజీవయ్య, ఆంగ్లం టీచర్ శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. త్వరలో మా పూర్వ విద్యార్థుల తరపున పాఠశాలకు తగిన సహాయ సహకారాలను తప్పక అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 90 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ సమ్మేళన విజయవంతం చేశారు.

## మౌలానా ముస్తాక్ అహ్మద్ కి అభినందన వెల్లువ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మదును నియమించడం పట్ల ముస్లిం మైనారిటీ సంక్షేమం వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణములోని నోమాని, ముద్రస ఏ కాసి ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ ఉమర్ ఫారూఖ్ వారు ముస్తాక్ అహ్మద్ కు తమ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మౌలానా ముస్తాక్ అహ్మద్ మరిన్ని పదవులను అధిరోహిస్తూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేయాలని వారు తెలిపారు.

## మాజీ ఎంపిపి మాదవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మాజీ ఎంపీపీ మాదవి బాలరాజు గౌడ్ గారి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియ చేసిన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా. మరియు ఎల్లారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ నాగం గోపి కృష్ణ, ఎల్లారెడ్డి మండలం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయిబాబా, జంగమ్మయిపల్లి, మతమాల,తిమ్మాపూర్, గ్రామ అధ్యక్షులు మరియు యూత్ అధ్యక్షులు సల్మాన్, ప్రకాష్, రాజశేఖర్, అంజయ్య, చిత్రాంజన్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం మ్యారేజ్ బ్యూరో కార్యాలయం ప్రారంభం



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి,(శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలో శారద నిలయం నందు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ ఉద్యోగిగా సత్కారం, ప్రశంస పత్రాలు పొందిన శ్రీ దాసరి రాజకుమార్ డిఈ మిషన్ భగీరథ మంథని, శ్రీ గౌడ ఆంజనేయులు ఏఈపిఆర్ పెద్దపెల్లి, శ్రీ కొలిపాక నగేష్ ఎన్టిపిసి, శ్రీ గుడెల్లి కనకయ్య- కనక లక్ష్మిదంపతులు, సింగరేణి, శ్రీ ఎలిగేటి మల్లేశం- రాధ దంపతులు, హెడ్ కానిస్టేబుల్ పద్మశాలి ఉద్యోగులతో పాటు ఈమధ్యనే పదవి విరమణ పొందిన శ్రీ కొలిపాక మల్లయ్య-సుజాత దంపతులు, శ్రీ గుడిమళ్ళ సత్యనారాయణ మరియు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయానికి విరాళాలు ఇచ్చి ఇప్పటివరకు రాష్ట్ర కమిటీ వారు అందించే జ్ఞాపికలు తీసుకొని దాతలు శ్రీ కొలిపాక నగేష్ శ్రీ తాటిపాముల రమేష్ ను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఈగ వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా హాజరై సన్మానించడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవ ఉత్తమ పద్మశాలి ఉద్యోగులు మరియు ఈ మధ్యనే పదవి విరమణ పొందిన పద్మశాలి దంపతులకు సన్మాన పత్రం, మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందిస్తూ చేనేత శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే హైదరాబాదు అల్కాపురిలో ప్రారంభించుకున్న రాష్ట్ర కార్యాలయము కొనుగోలు కోసం విరాళాలు ఇచ్చినదాతలకు రాష్ట్ర కమిటీ వారి జ్ఞాపికలు అందిస్తూ, కండువాతో సత్కరించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మ్యారేజ్ బ్యూరో కార్యాలయం ప్రారంభించి మాట్లాడుతూ సద్వినియోగించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థల పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం, పరస్పర సహకారం కోసం ఏర్పరచుకున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం ఉత్తమ ఉద్యోగులను సన్మానించడం పేద పద్మశాలి విద్యార్థులకు తోడుగా ఉండడం, వారి వారి కుటుంబ సభ్యుల వధూవరుల వివాహ పరిచయ వేదికతో, ఐకమత్యమే మహాబలం అనే నినాదంతో సభ్యులందరూ ఒకరినొకరు సహకరించుకుంటూ పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యాలయానికి పెద్దపల్లి జిల్లా నుండి విరాళాలు ఇచ్చిన దాతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ సేవలందించి తమ వివిధ శాఖలలో పనిచేస్తూ, ప్రశంసలు పొంది ఉత్తమ ఉద్యోగులుగా సత్కరించబడిన పద్మశాలీలను అభినందించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ చిలుక శ్రీనివాస్ గారు, రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ శ్రీ కొండబత్తుల రాజమౌళి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ తాటిపాముల దత్తాద్రి గారు, జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పరికిపండ్ల కోటేశం గారు, జిల్లా కోశాధికారి కొలిపాక నగేష్ గారు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గౌడ ఆంజనేయులు గారు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ తాటిపాముల రమేష్ గారు, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీ ఆడెపు రవికుమార్ గారు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ గుడిమల్ల సత్యనారాయణ గారు, మామిడాల కరుణాకర్, తాటికొండ శంకర్, తాటికొండవెంకటేశ్వర్లు, చింతకింది శ్రీనివాస్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు

### ముఖ్య అతిథి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల:(శుభోదయం న్యూస్ ):శనివారం రాత్రి గుమ్మడిదలలో యాదవ సంఘం యువకులు ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ప్రత్యేక వేదిక వద్ద ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుడు విగ్రహం జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ ఉత్సవాలను ప్రారంభించినారుఈ



సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతు సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను చాటుతాయని తెలిపారు. యాదవులు నమ్మకానికి నిదర్శనం ఒకే మాట మీద ఉంటారని, పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవ సోదరులు పశువుల సంతతి పెరగడానికి దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సదర్ సమ్మేళన ప్రత్యేకత అన్నారు. సదర్ ఉత్సవాల సందర్భంగ ఏర్పాటుచేసిన విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని పట్టణం లక్ష్మీనగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని50 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న



అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ, ఈ సర్వేను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్ యుమరేటర్లు కోరిన వివరాలను తెలపడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకునికి పరామర్శ.. కార్యకర్తలకు అండగా ఉంటాం : నీలం మధు ముదిరాజ్



జిన్నారం: (శుభోదయం న్యూస్ ):ఆదివారం జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యం కారణంగా భుజం శస్త్ర చికిత్స చేసుకుని సోలక్పల్లి లోని వారి స్వగృహానికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి పరామర్శించిన మెదక్ పార్లమెంట్



కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు, శస్త్ర చికిత్స చేసుకుని వచ్చిన శ్రీకాంత్ రెడ్డి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, రాజు గౌడ్, సత్తన్న,శ్రీరామ్, శివరాజ్,మల్లేష్,శ్రీను,శ్రీనివాస్, మహేష్, సత్యా నారాయణ,వెంకటేశ్,మల్లేష్,రఘు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు

### కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో.....



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పట్టణంలో బుధవారం రోజున స్థానిక ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ఐటీ శాఖ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సీట్ల పంపిణీ, టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి మరియు రవికుమార్ హాజరై శ్రీధర్



బాబు రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ శ్రీధర్ బాబు 1999 నవంబర్ 10 నుండి 2024 వరకు ఎమ్మెల్యేగా, విప్పుగా, మంత్రిగా నియోజక వర్గంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తిరుగులేని శక్తిగా ఈరోజు తెలంగాణ ఐటీ మంత్రిగా తన సేవలను కొనసాగిస్తూ మంథని నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రానికి సేవలు అందిస్తూన్నారు వారికి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ ముస్తఫా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, పంజా శ్రీనివాస్. దూళికట్ట సతీష్,దాసరి విజయ్, పజిల్, రాజిరెడ్డి, దశరథం, గుమ్మడి రవి, ఆడేపు రవి,అల్లి శంకర్, గడ్డం శేఖర్, కొండ్ర కుమార్. కారం వినయ్, మధుకర్ రెడ్డి, కనుకుంట్ల అశోక్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి కొళాయిలను శుభ్రం చేయించిన గ్రామ వార్డు స్వతంత్ర సభ్యులు, ఆంజనేయులు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఆదివారం వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం గ్రామ పంచాయతీ లోని ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి కొళాయి ప్రాంగణం చెత్త, చెదారం, మట్టి కుప్పలతో, మంచి నీటి కోసం వచ్చే కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారడంతో, ఎండ్లూరి. ఆంజనేయులు 10వ వార్డు స్వతంత్ర సభ్యులు, దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో క్లీనింగ్ చేయించారు. ఇందుకు కాలనీవాసులు ఆంజనేయులుకి అభినందనలు తెలియజేశారు.

## హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆకట్టుకున్న ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ నృత్య ప్రదర్శనలు

### రాకింగ్ స్టార్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ లోకేష్ కు భారత్ బుక్ ఆఫ్ రికార్డు 2024 కైవసం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో భారత్ ఆర్ట్స్ సమస్త వారు, బాలోత్సవ్ చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు అంగరంగ వైభావంగా జరిగాయి.ఈ కార్యక్రమం ఆహ్వానం కొరుకు ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గున్నారు.ఈ సందర్బంగా డాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ. భారత్ ఆర్ట్స్ వారు నిర్వహించిన బాలోత్సవ్ చిల్డ్రన్స్ డే వేడుకలుకు రవీంద్ర భారతి ఆర్ట్స్ వారు మమ్మల్ని ఆహ్వానించునందుకు మాకు ఎంతో సంతోషం ఉందని, అలాగే మా అకాడమీ చేసిన నృత్యలు అందర్నీ ఎంత గానో ఆకట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈ నాట్య ప్రదర్శన లో, సోనీ,తన్మాయ్,శ్రావణి వందన,శిరీష్ , దిలీప్ , కావ్య, సునీల్ పాల్గొన్నారు అని తెలిపారు.అనంతరం నృత్య ప్రదర్శన చేసిన అందరికి రవీంద్ర భారతి సంస్థ వారు , అలాగే సీనియర్ యాక్టర్స్ దివ్య వాని , జబర్దస్త్ ఆర్టిస్ట్స్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించారు అని తెలిపారు. తదుపరిగా డాన్స్ మాస్టర్ లోకేష్ కు భారత్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును సంస్థ వారు అందజేయడం జరిగిందన్నారు. డాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ కళ అంటే ధర్మవరం, ధర్మవరం అంటేనే కళ అనే ధర్మవర%శీ% లో ఎందరో నాట్యం మీద ఆసక్తితో ఉన్నారని వారిని అన్ని విధాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని, అలాగే నాట్యం నేర్చుకోవాలి అని ఆసిక్తితో ఉన్నవారికి పేద పిల్లలకు నా వంతుగా ఉచితంగా డాన్స్ నేర్పిస్తారని తెలియచేసారు.. అలాగే నా తల్లి తండ్రులు కి నా పాదాభివందనలు నన్ను ఈ అవార్డు వచ్చేలా ఎంత గానో కృషి చేసిన నా విద్యార్థులకు,నాతోటి స్నేహితుడు డాన్స్ మాస్టర్ ముందు ఉండి నడిపించిన అస్లాం కి కృతజ్ఞతలు తెలియచేసారు.

## జన్మదిన వేడుకల్లో ఆర్మీ శ్రీనివాస్, సరిత.....



దోమ, మండల రిపోర్టర్ - గూడ విజయ్ (శుభోదయం న్యూస్): దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లో గునిగరి ఆర్మీ శ్రీనివాస్, సరిత కూతురు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రితిక్ రెడ్డి, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,బంగ్లా యాదయ్య, మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త పేట ఆనంద్,మండల ప్రధాన కార్యదర్శి ఎండీ షబ్బీర్,శంకర్ ఎన్టీఆర్,ఎండీ కైసార్, కానిస్టేబుల్ దస్తగిరి, కృష్ణయ్య, నర్సిములు,శ్రీనివాస్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

### 10 మంది అరెస్ట్ రూ.59,100 నగదు స్వాధీనం : వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): రాబడిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో దుర్గమ్మ గుడి వెనక భాగాన పేకాట ఆడుతున్న స్థావరంపై వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పదిమందిని అరెస్టు చేసి,వారి వద్ద రూ.59,100 లా నగదును స్వాధీనం చేసుకొని, జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

# విద్య వినయేన శోభతే...



(శుభోదయం న్యూస్ ):మనము ఈ రోజు అనగా నవంబర్ 11 నాడు జాతీయ విద్యాదినోత్సవం జరుపుకుంటునాము. అదేవిధంగా స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క జన్మదినంగా జరుపుకుంటూన్నాము. ఆయన 1947 నుండి 1958 వరకు కేంద్ర ప్రభుత్వంలో విద్య మంత్రిగా పనిచేశారు. అతను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు మరియు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీనియర్ నాయకులలో ఒకరు. నవంబరు 11, 1888న మక్కాలో (ప్రస్తుతం సౌదీ అరేబియాలో ఉంది) జన్మించిన ఆజాద్ మేధావి మరియు లౌకికవాదం మరియు మత సామరస్యాన్ని గట్టిగా సమర్థించేవారు.విద్యా మంత్రిగా, భారతదేశ విద్యా వ్యవస్థను రూపొందించడంలో ఆజాద్ ముఖ్యమైన పాత్ర పోషించారు. 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య, శాస్త్ర సాంకేతిక విద్య, ఉన్నత విద్యాసంస్థల స్థాపన ప్రాముఖ్యతను గట్టిగా వినిపించారు. అతని నాయకత్వంలో, భారతదేశంలో విశ్వవిద్యాలయ విద్యను పర్యవేక్షించడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 1953లో స్థాపించబడింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు) మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) వంటి సంస్థలకు ఆయన పునాది వేశారు.అతని సేవలకు గుర్తింపుగా, భారతదేశంలో నవంబర్ 11ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారు. ఆజాద్ దార్శనికత మరియు విధానాలు సార్వత్రిక విద్య మరియు అకడమిక్ ఎక్సలెన్స్ రెండింటినీ ప్రోత్సహిస్తూ భారతదేశ విద్యా రంగం మీద శాశ్వత ప్రభావాన్ని చూపాయి. విద్యే ఆర్థిక అభివృద్ధికి మూలం..విద్య ఒక వ్యక్తి జీవితానికి, సమాజానికి మరియు దేశ అభివృద్ధికి కీలకమైన మూలాధారం. విద్యా రంగంలో సమర్థవంతమైన మార్పులు సాధిస్తే, దేశం అన్ని రంగాల్లో పురోగమించవచ్చు. ఈ ప్రగతిలో ప్రధానంగా ఆర్థిక అభివృద్ధికి విద్య ఎంతో దోహదపడుతుంది. చదువుకున్న ప్రజలే ఆర్థిక వ్యవస్థలో కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు ప్రవేశపెట్టడమే కాకుండా, సమాజంలో సానుకూల మార్పులకు మార్గదర్శకులవుతారు.విద్య ద్వారా వ్యక్తులు తమకు అవసరమైన నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు. ఈ నైపుణ్యాలు వారికి మంచి ఉపాధి అవకాశాలను అందిస్తాయి, ఫలితంగా వారికి స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ఇది వ్యక్తిగత జీవన ప్రమాణాల పెరుగుదలకే కాకుండా దేశంలో నిరుద్యోగిత రేటు తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రాచుర్యంలో ఉన్న విద్యా వ్యవస్థలు వ్యాపార, ఐటీ, ఇంజినీరింగ్, ఆరోగ్య సేవలు వంటి విభిన్న రంగాల్లో నైపుణ్యాలను నేర్పడంలో దోహదపడతాయి.విద్యను ప్రమోట్ చేయడం ద్వారా వ్యక్తులు పరిశోధన, ఆవిష్కరణల్లో ముందంజ వేస్తారు. ఆధునిక సాంకేతికత, పరిశోధన, విప్లవాత్మక ఆవిష్కరణలు విద్యతోనే సాధ్యమవుతాయి. నూతన ఆవిష్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్దదిక్కుగా నిలుస్తాయి, దేశీయ ఉత్పత్తుల పెరుగుదలకు, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి తోడ్పడతాయి. విద్య ద్వారా వ్యక్తులు వ్యాపార పరిజ్ఞానం, మార్కెటింగ్ వ్యూహాలు, ఫైనాన్స్ మేనేజ్మెంట్ వంటి అంశాలను నేర్చుకోవడం ద్వారా తమ స్వంత వ్యాపారాలను ప్రారంభిస్తారు. విద్య ఆధారంగా వ్యక్తులు ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములై, కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు. వ్యక్తులు వ్యాపార రంగంలో రాణించాలంటే సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవగాహనతో పాటు సృజనాత్మక ఆలోచనలు ఉండాలి. నిరక్షరాస్యత పేదరికాన్ని పెంచే ప్రధాన కారణం. విద్య అందరికీ అందుబాటులో ఉండటం ద్వారా పేదరికాన్ని తగ్గించవచ్చు. చదువు ఉన్న వ్యక్తులు తమ హక్కులను తెలుసుకోవడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని కాపాడడంలో ముఖ్యపాత్ర పోషిస్తారు. పేదరికం తగ్గినప్పుడు సమాజం ఆర్థికంగా మెరుగవుతుంది, వ్యక్తులు ఆర్థిక స్వావలంబనతో జీవితాన్ని సాఫీగా సాగించగలుగుతారు.విద్య సాధన ద్వారా ప్రజల ఆదాయం పెరుగుతుంది, ఫలితంగా వారు అధికంగా ఖర్చు చేస్తారు. దేశంలోని వ్యాపార రంగాలు, ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందడానికి వీలవుతుంది. ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడు నిరుద్యోగం తగ్గుతుంది, ఫలితంగా సమాజంలో పేదరికం తగ్గుతుంది. విద్యతో అభివృద్ధి చెందిన సమాజంలో మనవాళ్ళ, సమానత్వం, చట్టాలను గౌరవించడం వంటి సదగుణాలు వృద్ధి చెందుతాయి, దీనివల్ల నేరాలు కూడా తగ్గుతాయి.చదువుకున్న, నైపుణ్యాలు కలిగిన ప్రజలతో దేశం శక్తివంతమైన వనరులుగా నిలుస్తుంది. వారు వివిధ రంగాల్లో శక్తివంతమైన వనరులుగా మారి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తారు. విద్యావంతులు ఉన్న దేశం బలంగా, ఆధునికంగా అభివృద్ధి చెందుతుంది. చివరిగా మొత్తానికి, విద్య దేశ ఆర్థికాభివృద్ధికి మూలాధారం. అది ఒక వ్యక్తికి జీవితంలో సుస్థిరతను, సంతోషాన్ని



మాత్రమే కాకుండా, దేశానికి ఒక శక్తివంతమైన ఆధారాన్ని కూడా అందిస్తుంది. ప్రతి వ్యక్తికి సమగ్ర విద్యను అందించడం ద్వారా దేశం ఆర్థికాభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగవచ్చు.

**వ్యాసకర్తలు : (డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ , తెలంగాణ.**

**ప్రొఫెసర్ షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా, కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపూర్, ఆంధ్రప్రదేశ్)**

# ప్రముఖ నటుడు కన్నుమూత.. సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం

చెన్నై: పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశం చేసి అందరినీ మెప్పించిన సీనియర్ నటుడు... దేశవ్యాప్తంగా అనేక భాషల్లో నటించిన ప్రముఖ నటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూశారు.గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (ఆదివారం) తెల్లవారు జామున చెన్నైలో తుదిశ్వాస విడిచారు.ప్రస్తుతం ఆయన వయసు 80 సంవత్సరాలు అని, కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఢిల్లీ గణేశ్ మరణ వార్తతో తమిళ సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. సినీ సెలబ్రిటీలు తమ సంతాపాలను తెలియజేస్తున్నారు.

### నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానం..

ఆగష్టు 1, 1944న గణేశ్ జన్మించారు. 'ఢిల్లీ గణేశ్'గా ఆయనకు గుర్తింపు వచ్చింది. 1964 నుంచి 1974 వరకు భారత వైమానిక దళంలో దశాబ్ద కాలం పాటు పనిచేశారు. ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. సాయుధ దళాల నుంచి తప్పుకున్న తర్వాత ఢిల్లీ కేంద్రంగా ప్రదర్శనలు చేసే 'దక్షిణ భారత నాటక సభ' బృందంలో చేరారు. దిగ్గజ దర్శకుడు కే బాలచందర్.. గణేశ్‌కు 'ఢిల్లీ గణేశ్' అని రంగస్థలం పేరు పెట్టి తమిళ సినిమాకు పరిచయం చేశారు. గణేశ్ 1976లో సినీ రంగ ప్రవేశం చేశారు.ఆ తర్వాత ఎప్పుడు వెనుదిరిగి చూసుకోలేదు. కామెడీ నుంచి ప్రతినాయక పాత్రల వరకు ఎన్నో పాత్రల్లో అలరించారు. ఎన్నో పాత్రల్లో కడుపుబ్బా నవ్వించారు. ఆయన నటించిన ఎన్నో పాత్రలకు చక్కటి గుర్తింపు వచ్చింది. 1979లో విడుదలైన 'పసి' అనే సినిమాలో ఆయన నటనకు తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డు ప్రత్యేక బహుమతి దక్కింది. కెరీర్‌లో ఆయన 400లకు పైగా సినిమాల్లో నటించారు. తమిళం, తెలుగు, కన్నడ, హిందీ సినిమాల్లో అల్లరించారు.

### విశేష గుర్తింపు తెచ్చిన పాత్రలు ఇవే..

సింధు భైరవి (1985), నాయకన్ (1987), మైఖేల్ మదన కామ రాజన్ (1990), ఆహా..! (1997), తెనాలి (2000) సినిమాల్లో పాత్రలకు ఆయన చక్కటి గుర్తింపు దక్కింది. అపూర్వ సగోధరార్గళ్ (1989)లో ఆయన విలన్ పాత్రకు సినీ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆయనలో ఉన్న టాలెంట్, సంక్లిష్టమైన పాత్రలను సైతం అలవోకగా మెప్పించగలరని పేరు తెచ్చుకున్నారు. 'ఎంగమ్మ మహారాణి'లో (1981) హీరోగా కూడా నటించారు.మరో విశేషం ఏంటంటే.. పలు టీవీ సీరియల్స్, షార్ట్ ఫిల్మ్‌లలో కూడా ఆయన నటించారు. 2015లో చిత్ర నిర్మాణంలో కూడా అడుగుపెట్టారు. గణేష్ కొడుకు మహా ప్రధాన పాత్రలో నటించిన ఎన్నుల్ ఆయిరం (2016) సినిమాను ఆయనే నిర్మించారు.

## కెనడా రాయబార కార్యాలయం వద్ద హిందూ -సిక్కు గ్లోబల్ ఫోరమ్ ఆందోళన



న్యూఢిల్లీ : కెనడాలో ఇటీవల హిందూ ఆలయాలపై దాడులను ఖండిస్తూ న్యూఢిల్లీలో ఆ దేశ రాయబార కార్యాలయం వద్ద హిందూ-సిక్కు గ్లోబల్ ఫోరమ్ సభ్యులు ఆదివారం ఆందోళనకు దిగారు.పోలీసులు వీరిని అడ్డుకు న్నారు. రాయబార కార్యాలయం వైపునకు మార్చ్‌గా వెళుతున్న ఫోరం సభ్యులను తీన్ మూర్తి మార్గ్‌లో పోలీసులు బారికేడ్లతో నిరోధించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు తర్విందర్ సింగ్ మార్వా మాట్లాడుతూ హిందూ, సిక్కులే లక్ష్యంగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ ఆందోళనలు సందర్భంగా రాయబార కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు సిబ్బందిని మోహరించారు.

### అర్ష్ దల్లాను అరెస్టు చేసిన కెనడా పోలీసులు

నిషేధిత ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్)తో సంబంధం ఉన్న అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల కెనడాలోని అంటారియో ప్రావిన్స్‌లో ఒక కాల్పుల ఘటన కేసులో ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరిని ఉగ్రవాది అర్షదీప్ సింగ్ గిల్ అలియాస్ అర్ష్ దల్లాగా గుర్తించారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లో హత్యలు, టెర్రర్ ఫైనాన్సింగ్, దోపిడీలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్ష్ దల్లాను గత ఏడాది జనవరిలో భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా గుర్తించింది. డ్రగ్స్ అక్రమ రవాణా, ఆయుధాల స్మగ్లింగ్‌లోనూ అర్షదల్లా ప్రమేయం ఉందని కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: సూర్యకుమార్ యాదవ్



బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన రెండో టీ20లో టీమిండియా 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారని కొనియాడాడు.ముఖ్యంగా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అసాధారణ బౌలింగ్‌తో జట్టును విజయం ముంగిట నిలబెట్టాడని ప్రశంసించాడు. 'ఎప్పుడైనా సరే ఎంత లక్ష్యం నమోదు చేసినా తిరిగి ఇవ్వాల్సిందే. టీ20ల్లో 125, 140 స్కోర్లతో గెలవడం కష్టం. కానీ మా బౌలర్ల పోరాట పటిమను చూసి గర్వపడుతున్నా. 125 పరుగుల లోస్కోరింగ్ గేమ్‌లో లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో ఒకరు ఐదు వికెట్లు తీయడం గొప్ప విషయంవరుణ్ చక్రవర్తి బౌలింగ్ అసాధారణం. బౌలింగ్‌పై అతను చాలా హార్డ్ వర్క్ చేశాడు. అతని ఐదు వికెట్ల ఘనతను ప్రతీ ఒక్కరు ఆస్వాదించారు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. మరో రెండు మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిని గెలిచే ప్రయత్నం చేస్తాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 124 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్), అక్షర్ పటేల్(21 బంతుల్లో 4 ఫోర్లతో 27) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్, గెరాల్డ్ కోయిట్జీ, అండిలే సిమెలెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, పీటర్ తలో వికెట్ తీసారు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌతాఫ్రికా ఓవర్లలో 7 వికెట్లకు పరుగులు చేసి గెలుపొందింది. ట్రిస్టన్ స్టబ్స్( 41 బంతుల్లో 7 ఫోర్లతో 47 నాటౌట్), హెండ్రిక్స్(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(5/17) ఐదు వికెట్ల ఘనత సాధించగా.. రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్ తలో వికెట్ తీసారు.వరుణ్ చక్రవర్తి సంచలన బౌలింగ్‌తో టీమిండియా విజయం దిశగా సాగింది. సౌతాఫ్రికా విజయానికి 24 బంతుల్లో 37 పరుగులు అవసరమవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ అర్షదీప్ సింగ్ వేసిన 17వ ఓవర్‌లో స్టబ్స్ 6, 4తో 12 పరుగులు చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అర్షదీప్ సింగ్ ఇచ్చిన సిక్సర్‌తోనే మ్యాచ్ భారత్ చేజారింది. స్లాట్‌లో బంతిని వేయడంతో స్టబ్స్ భారీ సిక్సర్‌గా

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు: బడ్జెట్ తోపాటు కీలక బిల్లులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నవంబర్ 22 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. సోమవారం ఉదయం అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2024-25 ఏడాదికిగానూ ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.అంతకుముందే ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో 2024-25 ఆర్థిక బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టు సహా పలు కీలకమైన బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు.కాగా, ఈ ఏడాది మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్?కు ముందు నాలుగు నెలలకు గాను ఓటాన్ ఏకౌంట్?ను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తర్వాత మరో నాలుగు నెలలకు గాను ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్?కు అమోదం తెలిపింది. సోమవారం అసెంబ్లీలో వచ్చే నాలుగు నెలలకు గాను పూర్తి స్థాయిలో 2024-25 ఏడాదికి బడ్జెట్??ను ప్రవేశ పెట్టనున్నారు.సోమవారం ఉదయం 10 గంటల తర్వాత శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్ ప్రవేశపెడతారు. అదే విధంగా శాసనసభలో వ్యవసాయ బడ్జెట్?ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. మండలిలో వ్యవసాయ బడ్జెట్?ని మంత్రి నారాయణ ప్రవేశపెడతారు. ఉదయం 9 గంటలకు బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అసెంబ్లీ వాయిదా తర్వాత సభాపతి అధ్యక్షతన బీఏసీ సమావేశం జరగనుంది.కాగా, ఈ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టనుంది కూటమి ప్రభుత్వం. భూముల ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రస్తుత ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం 1982 ఇబ్బందిగా ఉందని, దాన్ని రద్దు చేసి కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు 2024ను ప్రవేశపెట్టనుంది. దీంతో పాటు దేవాలయాల్లోని పాలక మండళ్లలో అదనంగా మరో ఇద్దరు సభ్యులు నియామకంపై బిల్లును ప్రవేశపెట్టనుంది.ఇక, గతంలో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జ్యుడీషియల్ ప్రివ్యూ కమీషన్ రద్దు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టనున్నారు. అలాగే జ్యుడిషియల్ అధికారుల ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 61 ఏళ్ల కు పెంచుతూ చట్ట సవరణ చేయనున్నారు. అయితే, ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

శుభోదయం
సోమవారం - 11 - నవంబర్ - 2024

## డ్రగ్స్‌పై డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్.. పెనుముప్పుగా మారింది..!




**అమరావతి,:** సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్‌పై స్పందించారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. 'రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది.. మన ఎన్డీఏ ప్రభుత్వం మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య, రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. కొంతకాలం క్రితం, విశాఖపట్నం పోర్టులో కొకైన్ షిప్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవడం, దేశంలోని ఇతర చోట్ల పట్టుబడిన డ్రగ్స్‌కు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థతో సంబంధాలు ఉన్నాయని, గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందిందని చూపిస్తుందన్నారు పవన్.. ఈ నేరగాళ్లను కట్టడి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కాగా, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌తో పాటు గంజాయి కట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే.. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్), జిల్లాకొకటి చొప్పున మొత్తం 26 నార్కొటిక్స్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటుకు మంత్రివర్గం ఉపసంఘం ఆమోదం తెలిపింది. డీజీపీ పర్యవేక్షణలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఏఎన్‌టీఎఫ్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.. ఇక, మరోసారి డిప్యూటీ సీఎం డ్రగ్స్‌పై ట్వీట్ చేసిన నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వం.. తర్వాత డ్రగ్స్, గంజాయి కట్టడిపై దృష్టిసారించనున్నట్టు తెలుస్తోంది.

## రిజర్వేషన్లను బీజేపీ ఎప్పటికీ అంగీకరించదు.. రాహుల్‌పై షా ఫైర్..



న్యూఢిల్లీ: కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాహుల్ గాంధీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినేత రాజ్యాంగానికి సంబంధించిన నకిలీ కాపీని చూపి అవమానిస్తున్నారని అమిత్ షా మండిపడ్డారు. మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు చేయడాన్ని బీజేపీ ఎప్పటికీ అంగీకరించదని షా అన్నారు. " రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపీని చూపించాడు. రెండు రోజుల క్రితం జరిగిన ఓ సమావేశంలో రాజ్యాంగం కాపీని పంపారు. కవర్‌పై భారత రాజ్యాంగం అని ఉంటే, లోపల మాత్రం ఖాళీ పేజీలు మాత్రమే దర్శనమిచ్చాయి. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేశాడు. బీఆర్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ అవమానించింది" అని జార?ండ్‌లో పాలములో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా అన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయించినట్లు చెప్పారు. ఓబీసీలు, దళితులు, గిరిజనుల నుంచి రిజర్వేషన్లు లాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, మైనారిటిలకు ఇవ్వాలని చూస్తోందని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ ఓబీసీ కోటాకు వ్యతిరేకం, ఉలేమాల బృందం కాంగ్రెస్ నాయకులను కలిసిన సందర్భంలో, మైనారిటీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని, పీఎం మోడీ నాయకత్వం ఎప్పటికీ మత రిజర్వేషన్లను అనుమతించదని అమిత్ షా అన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, మీ నాలుగో తరం కూడా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురాలేదని రాహుల్ గాంధీని అమిత్ షా హెచ్చరించారు. జేఎంఎం నేతృత్వంలోని జార?ండ్‌లోని ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వమని అభివర్ణించారు. 8181 మంది సభ్యులున్న జార?ండ్ అసెంబ్లీకి నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో నవంబర్ 20న 288 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు 23న జరుగుతుంది.

## తిరుమల మాదిరిగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తాం



**అమరావతి,:** తిరుమల మాదిరిగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. శ్రీశైలం మాస్టర్ ప్లాన్ రూపకల్పన కోసం మంత్రులు పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, ఆనం, బీసీ జనార్ధన్ తో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు చంద్రబాబు. సీ ప్లేన్ ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని, విజయవాడ నుంచి శ్రైశైలానికి 40 నిమిషాల్లో వచ్చామని తెలిపారు. భవిష్యత్ అంతా పర్యాటకానిదే అన్నారు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా సీ ప్లేన్ వినియోగం ఏపీ నుంచి ప్రారంభం కానుంది. సీ ప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం న వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రయాణించారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రి వర్గంలో అత్యంత యువకుడు ఆయన అని కొనియాడారు.

## ఈ దేశంలో బీజేపీ ఉన్నంత కాలం ముస్లింలకు రిజర్వేషన్లు దక్కవ్



న్యూఢిల్లీ: దేశంలో మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార?ండ్‌లల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఫలితంగా ఈ రెండు చోట్లా రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికల్లో గెలుపోటములపై వ్యూహ, ప్రతివ్యూహాలను రచించుకుంటోన్నాయి అన్ని పార్టీలు. మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జార?ండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 44. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జార?ండ్ ముక్తి మోర్చా- కాంగ్రెస్- వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వాన్ని వహిస్తోన్నారు. నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జేఎంఎం-కాంగ్రెస్- వామపక్షాలు ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి. మొత్తంగా 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.31 కోట్ల మంది పురుషులు, 1.29 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కాగా 11.84 లక్షల మంది తొలిసారిగా ఓటు వేయనున్నారు. వీరిలో యువ ఓటర్ల సంఖ్య 66.84 లక్షలు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. పాలము జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. జార?ండ్ ముక్తి మోర్చా- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. మత రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ ధ్వజమెత్తారు. ముస్లిం సంతుష్టీకరణకు ప్రాధాన్యత ఇస్తోన్నాయంటూ ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లను దీనికి ఉదాహరణగా చూపించారు అమిత్ షా. ముస్లింల కోసం ఓబీసీలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీల ప్రయోజనాలను కాంగ్రెస్ పణంగా పెడుతోందంటూ మండిపడ్డారు. వీరికి దక్కాల్సిన రిజర్వేషన్లల్లో కోత పెట్టి ముస్లింలకు పంచుతోందంటూ నిప్పులు చెరిగారు. ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి మతపరమైన రిజర్వేషన్లను తాము అమలు చేయబోమని అమిత్ షా తేల్చి చెప్పారు. బీజేపీ ఉన్నంత కాలం ఈ దేశంలో మతం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. తమకు 10 శాతం మేర రిజర్వేషన్లను కల్పించాలంటూ కొంతమంది ఉలేమాలు మహారాష్ట్రలో కాంగ్రెస్ నేతలను కలిసి వినతిపత్రం ఇచ్చారని అన్నారు. ఓబీసీలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లను కల్పించారని, దీన్ని తొలగించడం లేదా కోత పెట్టే హక్కు ఎవరికీ లేదని అమిత్ షా అన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించాలనే ఆలోచనను విరమించాలని రాహుల్ గాంధీకి హెచ్చరించారు. కాంగ్రెస్‌ను ఓబీసీ వ్యతిరేక పార్టీగా అభివర్ణించారు అమిత్ షా. అధికారంలో ఉన్నన్ని రోజులూ ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై 1950లో కాకా కేల్కర్ కమిటీ నివేదిక ఇస్తే ఇప్పటివరకు దాని ఆచూకీ తెలియట్లేదని అన్నారు. మండల్ కమిషన్ నివేదికను అమలు చేయడానికి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అడ్డుకున్నారని ఆరోపించారు.

# హిందువుల మనోభావాలను గాయపరచకండి!



తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా హిందూ వ్యతిరేక పాలన కొనసాగుతోంది. పోలీసుల తీరు రజాకార్లను గుర్తు చేస్తోంది. ముఖ్యంగా హిందూ దేవి దేవతలకు రక్షణ కరువైపోయింది. ఒకటి కాదు రెండు కాదు.. వరుసగా పదుల సంఖ్యలో రాష్ట్రంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. కానీ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోంది. ఇదే అదునుగా ఇటీవల కాలంలో హిందూ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు చేస్తూ.. విగ్రహాలను ధ్వం సం చేస్తున్నాయి. దుండగులు బరితెగించి ప్రవర్తిస్తూ... దేవాలయాలను అపవిత్రం చేస్తు న్నారు. పండుగలను లక్ష్యంగా చేసుకొని హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నారు. ప్రణాళిక బద్ధంగా హిందు త్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం కొనసాగిస్తున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరం.

### ఈ దాడులు పిచ్చివాళ్ల పనా?

దాడికి పాల్పడ్డ దోషులకు మద్దతు పలు కుతూ పోలీసులు వ్యవహరిస్తున్న తీరు హిం దువుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే హోం శాఖ కూడా ఉన్నప్పటికీ వరుస దాడుల ఘటనపై స్పందించకపోవడం బాధాకరం. పైగా దేవాలయాలపై, విగ్రహాలపై దాడులు చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాల్సింది పోయి.. వారిపై పిచ్చివారిగా సర్టిఫికెట్ జారీ చేయడంతో హిందుత్వంపై రెట్టింపు స్థాయి లో దాడులకు ప్రేరేపిస్తున్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. దుండగులు దొంగలని, పిచ్చివారని, ఆకలితో ప్రసాదం కోసం వచ్చారనే కట్టు కథలు హింసా వాదులకు మరింత బలాన్ని చేకూరుస్థాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రంలోని శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్న అసాంఘిక శక్తుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికం. ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణచివేయా ల్సిన ప్రభుత్వం.. ఉదాసీనంగా వ్యవహరించి ఓట్ల కోసం ఆత్రం పడటం తగదు.

### మందిరాలపై మూకుమ్మడి దాడులు..

భాగ్యనగరంలోని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం సంతోష్‌నగర్ రక్షాపురంలో హిం దూ వ్యతిరేక శక్తులు అర్ధరాత్రి సమయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దుర్గా నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేశారు. సికింద్రాబాద్ కుమ్మరి వాడలో గల ముత్యాలమ్మ మందిరంలో అ మ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అంబ ర్‌పేటలో మహంకాళి అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు. పంజాగుట్టలో పోచమ్మ తల్లి విగ్రహం ధ్వంసం చేశారు. యాకత్‌పుర నియోజకవర్గంలోని హిందువుల ఐక్యతను చాటే వీడియో స్టేటస్‌లో పెట్టుకున్నందుకు బ్రాహ్మణివాడి బస్తీలో కిషన్ యాదవ్ అనే బాలుడిని చంపేందుకు కుట్ర చేశారు. మూ కుమ్మడిగా బాలుడి ఇంటిపై దాడి చేసి తీవ్రం గా చితకబాదారు. తల్లిదండ్రులను భయబ్రాంతులకు గురి చేశారు. అయినప్పటికీ బాధిత బాలుడి పైనే కేసు నమోదు చేశారు. కానీ దాడి చేసిన వ్యక్తుల పై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం నగర పోలీసుల ప్రత్యేకత. రాష్ట్రవ్యాప్తంగా కూడా అనేక ఘటనలలో దేవతా విగ్రహాల ధ్వంసం కార్యక్రమాలు, అధికారులు కూడా హిందువులపైనే దాడులు చేయడం హిందూ యువకులపై జిహాదీ మూకలు దాడికి పాల్పడినా అధికార యంత్రాంగం చూస్తూ ఊరకుండిపోవడం జరుగుతోంది.

### భద్రత గాలికొదిలేసి..

అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుకొని ఉన్న శంషాబాద్‌లో కూడా హిందూ దేవాలయాలు దాడులకు గురవుతున్నాయి. శంషా బాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశా రు. అయితే, అలవాటులో భాగంగా ఆ విగ్రహాలను కూడా పిచ్చివాడే ధ్వంసం చేశాడని పోలీసులు స్టేట్మెంట్ ఇవ్వడం గమ్మత్తైన విషయం. ప్రభుత్వం హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటోంది అనడానికి ఇం తకు మించిన సాక్ష్యం మరోటి లేదు.

### ఆ పోలీసులను సస్పెండ్ చెయ్యాలి!

భాగ్యనగరంలో పోలీసులు మరీ ఘోరంగా వ్యవహరిస్తున్నారు. హిందువులను రకరకాల కేసులలో ఇరికించి వేధింపులకు గురి చేస్తు న్నారు. హిందూ వ్యతిరేక కార్యకలాపాలు శిక్షణ పొందిన వాళ్ల పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా, భక్తులపై లాఠీఛార్జ్ చేసి హిందువులను భయబ్రాంతులకు గురిచేయడం గర్హనీయం. పోలీసు శాఖ సికింద్రాబాద్‌లోని మెట్రో పాలీస్ హోటల్లో ఉగ్రవాద శిక్షణ పొందిన దాదాపు 150 మందిని అరెస్టు చేయడంలో ఘోరంగా విఫల మైంది. ఇది పోలీసుల పనితనానికి నిదర్శనంగా చెప్ప వచ్చు. చట్టాన్ని ఉల్లంఘించి సికింద్రా బాద్‌లో లాఠీ చార్జీ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి. దేవాలయాలపై వరుస దాడులు నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి. దోష లను గుర్తించి, వెంబడే కఠినంగా శిక్షించాలి.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!



ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్‌లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్‌లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్‌లోని మరో హోటల్‌లో చికెన్ మండి తిన్న పలువురు తీవ్ర కడుపు, తలనొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసే వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్‌ను మూసివేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్ప, ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. హోటళ్లు, ఫుట్ పాత్‌లపై నోరూరించే, ఘుమఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. వాటి యజమానులు కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనె లు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు.

### తీవ్ర అనారోగ్యం బారిన..

కలుషిత ఆహారం కారణంగా ప్రతిరోజూ ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయి దాటి ప్రాణాలు కోల్పోతున్న సంద ర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం తినడం వల్ల అతిసారం నుంచి కేన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమ స్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదా ర్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధు లతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.

### తనిఖీలు నిర్వహిస్తున్నా..

గత కొన్ని నెలలుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంట శాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

### కఠిన శిక్షలు అమలైతేనే ఫలితం!

వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థా లు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపా రాన్ని కొనసాగిస్తున్నారు.

### చట్టంలో సెక్షన్లు ఉన్నప్పటికీ..

ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం, నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. అందుకే పూర్తిస్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభి ప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

### ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలనిస్తాయా?

కల్తీ ఆహారానికి సంబంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోనీస్‌తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీస్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహి స్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టిం గ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అ యితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టా రెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# బలవంతుడిదే రాజ్యం.. తలొంచిన కమల..



"తమది ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా తమకు తామే కితాబు ఇచ్చుకుంటూ గొప్పలు చెప్పు కొనే అమెరికాలో, ఇప్పటివరకు ఒక మహిళను అధ్యక్షురాలిగా ఎన్నుకోలేని దుస్థితి. దీనినే మనం "పేరు గొప్ప ఊరుదిబ్బ" అంటాం. మంచి విద్యార్హతలు, విశేషమైన పరిపాలనా అనుభవం. దేశానికి ఉపాధ్యక్షురాలిగా విశేష సేవలు చేసి ప్రశంసలు పొందిన మహిళ కమలా హారిస్ ఓటమి చెందడం ఆశ్చర్యం. దాదాపు అన్ని ప్రీపోల్ సర్వేలు ఆమె ఈ సారి అధ్యక్ష పీఠం ఎక్కడం ఖాయం అంటూ ఊదరగొట్టాయి. ముఖాముఖి వాగ్ధాటిలో కూడా ట్రంప్‌ను కమలా హ్యారిస్ నిలవరించింది. మంచి వక్తగా పలువురి మన్ననలు పొందింది. అయినా ఇలా ఎందుకు జరిగింది? లోపం ఎక్కడుంది? కమలా హారిస్ ఓటమి అనేక ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజకీయ నాయకత్వంలో లింగ సమానత్వానికి అమెరికాలో చోటు లేదా? అత్యున్నత అధ్యక్ష పదవికి మహిళలు పనికిరారా? గొప్ప ప్రజాస్వామిక దేశంలో రాజకీయ రంగంలో మహిళల ఎదుగుదలకు అడ్డంకులేమిటి?

ఇదేం ప్రజాస్వామ్యం!

అమెరికాలో మహిళలు 20వ శతాబ్దం ప్రారం భంలో రాజకీయ ప్రాతినిధ్యానికి పోరాటం చేశా రు. 1920లో రాజ్యాంగానికి 19వ సవరణను ఆమోదించడం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. అయితే, సుమారు శతాబ్దం పాటు రాజకీయ కార్యాలయాలలో మహిళలకు ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంది. 2023 నాటికి, మహిళలకు కాంగ్రెస్ స్థానాలలో కేవలం 28 శాతం మాత్రమే అవకాశం దక్కింది. జనా భాలో (సుమారు 50.5%) మహిళలు ఉన్నా .. పార్టీలలో అధికార పదవులకు మహిళలకు ఇవ్వడానికి అమెరికా సమాజం ముందుకు రాలేదు. పార్టీ నాయకత్వంలో, ప్రభుత్వ పదవుల్లో మహిళలకు గుర్తింపు లేదు. ఇది మహిళల పట్ల అమెరికా వ్యవస్థ చూపుతున్న వివక్ష కాదా! ఇదేం ప్రజా స్వామ్యం. ఇదేమి అగ్రరాజ్య లక్షణం? మొదటి సారి మహిళా అధ్యక్షురాలిగా 1972లో డెమొక్రాటిక్ నామినేషన్ కోసం ఒక మహిళ పోటీ చేసినప్పుడు ఈ చర్చ ముందుకు వచ్చింది. అప్పటి నుండి, హిల్లరీ క్లింటన్, ఎలిజబెత్ వారెన్ వంటి ప్రముఖ వ్యక్తులు అధ్యక్షత్వాన్ని కోరారు. కానీ ఎవరికీ ఈ అధ్యక్ష పీఠం దక్కలేదు. 2016లో క్లింటన్ అభ్యర్థన ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచింది. ఆమె ప్రజా ఓటును గెలిచినా, ఎలక్ట్రోరల్ కాలేజీలో ఓడిపోయింది. ఇది కేవలం ఓటరు మద్దతుకు మించి ఉన్న వ్యవస్థాపక సవాల్‌గా అక్కడ ఎన్నికల వ్యవస్థ నిర్మాణం అలా ఉంది.

ట్రంప్‌పై అనేక అభియోగాలు..

కమలా హారిస్‌తో పోలిస్తే ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి సరితూగుతాడా!? నిజానికి కమలా హారిస్ కంటే డొనాల్డ్ ట్రంప్ ఎందులో గొప్ప? ఆయన బడా వ్యాపారవేత్త. కానీ వ్యాపారంలో నిజాయితీ లేదు. అత్యధిక ధనవంతుడు. అయినా ప్రభుత్వానికి ట్యాక్సులు ఎగ్గొడతాడు. ట్రంప్ వ్యక్తిగతంగా నిజాయితీ లేని స్త్రీలోలుడు. అనేక లైంగిక కేసులు తన పైన ఉన్నాయి. అమెరికాలో పలు కోర్టులలో అనేక ఆర్థిక నేరాల్లో నిందితుడు. వ్యాపారంలో మోసపు ఎత్తుగడలు వేయడం ఆయనకు హాబీ. వ్యాపార లెక్కలు అంతా ఫేకే. ట్యాక్సుల ఉల్లంఘన, ఎగవేతలూ మామూలే. తన క్రింద పనిచేసే మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపు కేసులు ఉన్నాయి. లంచాలు ఇచ్చి కేసులు లేకుండా చేసుకోవటంలో దిట్ట. అనేక సార్లు ట్రంప్ ప్రవర్తనపై కోర్టు మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో తన ప్రత్యర్థులను గౌరవించడు. మహిళ అని మొహం కూడా చూడకుండా దూషణలు చేశారు. కమలా హారిస్ రంగును హేళన చేశాడు., ఆమె డ్రస్‌పై కూడా కామెంట్ చేశాడు.. తన ఆకారం అందం చూసుకోడు గానీ ఇతర మహిళలపై బాడీ షేమింగ్ కామెంట్లు చేస్తాడు. ఒకరకంగా మహిళలను గౌరవించని సంస్కార హీనుడు ట్రంప్.

అమెరికాలో వ్యవస్థాపక అడ్డంకులు..

అమెరికాలో మహిళల ప్రాతినిధ్యానికి అనేక వ్యవస్థాపక అడ్డంకులు ఉన్నాయి. ఎన్నికల మార్గదర్శకత్వం లేదు. మహిళా పార్టీల నిర్మాణాలు తక్కువ. స్థాపిత రాజకీయ నెట్‌వర్క్‌ల నుండి మద్దతు లభించలేదు. పార్టీలో, ప్రభుత్వంలో మహిళా నాయకుల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ప్రచార నిధులు పెద్ద అడ్డంకి. అమెరికా రాజకీయ ప్రచా రాలు ఖరీదైనవి. మహిళలకు తమ పురుష సహచరుల కంటే ఫండింగ్ వనరులు చాలా తక్కువ లభించాయి. అమెరికా పేరుకే అగ్రరాజ్యం. అక్కడ మహిళల లైంగిక వేధింపులు తక్కువ కాదు. వ్యభిచారం, డ్రగ్, గన్ కల్చర్ ఎక్కువ. నల్లవారి పట్ల జాతి వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది. సామాజిక, ఆర్థిక రాజకీయాలలో మహిళలు బాగా వెనుకబడి ఉన్నారు. భారతీయుల ప్రతిభ అంటే గిట్టదు. వారి వివాహ వ్యవస్థ విడాకులు లేకుండా దీర్ఘకాలం దాంపత్య జీవితం గడపగలగడంపై వారికి అసూయ. భారతీయులు తమ సంపాదనను పొదుపుగా వాడటంపై స్థానిక అమెరికా ప్రజలకు ఈర్ష. అందుకే భారతీయ మూలాలు ఉన్న కమలా హారిస్ ఓటమికి అనేక కారణాలలో ఇవి కూడా తోడ్పడ్డాయి.

ట్రంప్ ఉద్ధరిస్తాడనటం భ్రమే!

అమెరికాలో ఒక మహిళా అధ్యక్షురాలిగా కమలా హారిస్ ఓడినా...ట్రంప్ గెలిచినా, అమెరికా గొప్పతనం ఇకముందు కూడా వెలిగి పోతుంది అనుకోవడం ఒట్టి భ్రమ మాత్రమే. ట్రంప్ అమెరికాను ఉద్ధరిస్తాడు అనుకోవడం భ్రమే. ఎందు కంటే... ఆర్థికంగా అమెరికా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అనేక కంపెనీలు, బ్యాంకులు దివాలా తీశాయి. చైనా ఉత్పత్తులతో పోటీపడే పరిస్థితి లేదు. అమెరికా డాలర్ వన్నె తగ్గింది. అనేక మందికి కొవిడ్ తర్వాత ఉద్యోగాలు రోజుకు వేల సంఖ్యలో ఊడుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ నోటి దురుసుతనంతో యూరప్ సంబంధాలు కూడా అంతంత మాత్రమే. ఇతర దేశాలకు అమెరికా పరిశ్రమలు వలస పోతున్నాయి. రష్యా, చైనా, ఇండియా నార్త్ కొరియా, జపాన్ బంధాలు బలపడుతున్నాయి. పాలస్తీనా సమస్య తీరకపోవడానికి అమెరికా ఏకపక్ష స్వార్థ ప్రయోజనాలే కారణం. ట్రంప్ వల్ల నెతన్యాహు యుద్ధంలో మరింతగా రెచ్చిపోనున్నాడు. ట్రంప్ ఇజ్రాయిల్‌కి మొదటి నుండి మద్దతు పలుకుతుంది. యుద్ధం ట్రంప్ వల్ల మరింతగా గల్ఫ్‌కు పాకి ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా...? రాబోయే కాలమే తీర్పు చెబుతుంది.

